# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 283, | పేజీలు -12 | మంగళవారం - 19 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## దీపావళికి 'డబుల్ బొనాంజా'

### ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ




### వాహనదారులకు కేంద్రం శుభవార్త... దీపావళికి చౌకగా కార్లు, బైకులు!

భారీగా తగ్గనున్న కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు

28 శాతం జీఎస్టీ శ్లాబును 18 శాతానికి తగ్గించేందుకు కేంద్రం ప్రతిపాదన

మధ్యతరగతి, సామాన్యులకు ఊరట కల్పించడమే లక్ష్యమన్న కేంద్రం

సెప్టెంబర్‌లో భేటీ కానున్న జీఎస్టీ కౌన్సిల్, తుది నిర్ణయానికి అవకాశం

(లోకల్ గైడ్):ఢిల్లీ: పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. మిగతా..2లో

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను

# గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి



- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి

(లోకల్ గైడ్):హైదరాబాద్: గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను మైనింగ్ లీజుకు ఇచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తద్వారా జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలిపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని



ఆకాంక్షించారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారని అన్నారు. చరిత్ర కలిగిన కోటలను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ కుటుంబం ఈ దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. మిగతా..2లో



### రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

- రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయింది
- 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టింది
- పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారింది

## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి



హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో

## భారీవర్షాలు బీభత్సం సృష్టించే అవకాశం.. అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్: భారీ వర్షసూచనతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు. నేడు ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీవర్ష సూచన ఉందని చెప్పారు. మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయిలో భారీవర్షాలు కురుస్తున్నాయన్నారు.. సహాయక చర్యల కోసం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.




## యుద్ధం ముగియాలంటే క్రిమియా, నాటో ఆశలు వదులుకోవాలి

ఉక్రెయిన్ ఆ రెండూ వదులుకోవాల్సిందే.. అప్పుడే గంటల్లో యుద్ధం ఆగిపోతుంది

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సోషల్ మీడియా ద్వారా స్పష్టమైన సందేశం

వైట్‌హౌస్‌లో జెలెన్‌స్కీ, ఐరోపా నేతలతో ట్రంప్ కీలక భేటీ

పుతిన్ డిమాండ్లకే ట్రంప్ మొగ్గు చూపుతున్నారని ఐరోపా దేశాల ఆందోళన

శాంతి ఒప్పందంలో భాగంగా

భూభాగాలను వదులుకోవాలని అమెరికా సూచన

## ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు

# సహకారం అందించాలి

### కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ



ఇటీవల ఏపీ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలను మంత్రికి తెలియజేసిన లోకేశ్

ఏపీ అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి వివరణ

(లోకల్ గైడ్):అమరావతి: ఏపీ నుంచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారం అందించాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఈ రోజు కేంద్ర విదేశాంగశాఖ



మంత్రితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్‌గా తయారవుతుందని చెప్పారు. దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలని, సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఏపీలో జాతీయ, మిగతా..2లో

## ఏపీకి 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు

ఢిల్లీలో కేంద్రమంత్రి నడ్డాతో నారా లోకేశ్ భేటీ... ఏపీకి కీలక హామీలు



- ఈ నెల 21 నాటికి యూరియా సరఫరా చేస్తామని హామీ
- రాష్ట్రంలో ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం
- విశాఖ నిపర్‌కు శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయాలని వినతి




## పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

పార్టీ వర్గాలతో సూపర్ సిక్స్ పథకాలపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు

తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్న సీఎం చంద్రబాబు

## మోదీ - షాలకు ఈసీ సాయం చేస్తోంది

### కేంద్రంపై రాహుల్ ఫైర్

ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి వీల్లేకుండా చట్టం తెచ్చారు

ఈసీపై చర్యలకు అవకాశం లేకుండా 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకొచ్చిందన్న రాహుల్ గాంధీ

"ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడడం కోసమే తమ పోరాటమని వ్యాఖ్య

(లోకల్ గైడ్):ఢిల్లీ: ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి, ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేకుండా కేంద్రం 2023లో ఓ చట్టాన్ని తీసుకువచ్చిందనిబీ ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ



సాయం చేయడం వల్లే ఇలా చట్టం చేసిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రతిపక్షాల ఆరోపణల పట్ల ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర మిగతా..2లో



## ఏపీలో భారీ వర్షాలు.. వాయుగుండంగా మారిన అల్పపీడనం...

- మంత్రులు అనగాని, గొట్టిపాటి కీలక ఆదేశాలు
- అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రులు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశాలు
- ఐదు రోజుల పాటు సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచన



## భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్టేనని ఆరోపణ

రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు

వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన

అమెరికా ఆరోపణలను తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ

అమెరికా, ఐరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని కౌంటర్

### ఏపీకి 29 వేల మెట్రిక్ టన్నుల

# యూరియా కేటాయింపు

(లోకల్ గైడ్):అమరావతి: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జేపీ నడ్డాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ముమ్మరంగా వ్యవసాయ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా కొరత ఉందని, వెంటనే రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి నడ్డా స్పందిస్తూ... ఈనెల 21నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని, రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో స్థానిక పరిశ్రమల అభివృద్ధి, యువతకు ఉపాధి కోసం ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకారం అందించాలని మంత్రి లోకేశ్ కోరగా, జేపీ నడ్డా ఆమోదం తెలిపారు. విశాఖపట్నంలో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన 100 ఎకరాల భూమి సిద్ధంగా ఉందని లోకేశ్ చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 14 నెలలుగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని లోకేశ్ ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, అమరావతి రాజధాని పనులు మళ్లీ పట్టాలెక్కాయని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

# దీపావళికి 'డబుల్ బొనాంజా'

ఢిల్లీ: పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రస్తుతం ఉన్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను గణనీయంగా తగ్గించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ దీపావళికి సామాన్యులకు 'డబుల్ బొనాంజా' అందిస్తామని, వస్తువుల ధరలు తగ్గేలా జీఎస్టీలో సంస్కరణలు తీసుకొస్తామని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించడంతో ఈ వార్తకు మరింత ప్రాధాన్యత చేకూరింది. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న నాలుగు అంచెల జీఎస్టీ విధానాన్ని రెండు శ్లాబులకు పరిమితం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. 5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించాలని తన ప్రతిపాదనను జీఎస్టీ కౌన్సిల్‌కు పంపింది. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన ఈ కౌన్సిల్ సెప్టెంబర్‌లో సమావేశమై ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మార్పులు అమలైతే ప్రస్తుతం 28 శాతం పన్ను పరిధిలో ఉన్న అనేక వస్తువులు, ముఖ్యంగా కార్లు, బైకులు 18 శాతం శ్లాబులోకి వస్తాయి. ప్రస్తుతం ప్యాసింజర్ కార్లపై 28 శాతం జీఎస్టీతో పాటు ఇంజిన్ సామర్థ్యం, పొడవును బట్టి 1 శాతం నుంచి 22 శాతం వరకు పరిహార సెస్సు విధిస్తున్నారు. దీనివల్ల మొత్తం పన్ను భారం 50 శాతం వరకు ఉంటోంది. అదేవిధంగా, ద్విచక్ర వాహనాలపై కూడా 28 శాతం జీఎస్టీ అమలవుతోంది. కొత్త విధానంలో 12 శాతం, 28 శాతం శ్లాబులను తొలగించనుండటంతో మాస్ మార్కెట్ కార్లు, బైకుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. అయితే, లగ్జరీ కార్లు వంటి కొన్ని వస్తువులపై 40 శాతం వరకు ప్రత్యేక పన్ను విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. ఈ దీపావళికి ప్రజలకు మేం ఓ బహుమతి అందిస్తున్నామని, సామాన్యులకు అవసరమైన వస్తువులపై పన్నులు భారీగా తగ్గుతాయని ప్రధాని మోదీ తెలిపారు. "దీనివల్ల రోజువారీ వస్తువులు చాలా చౌకగా మారతాయి. ఇది ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది" అని ఆయన వివరించారు. పెరిగిన ఉత్పాదక వ్యయం, అధిక వడ్డీ రేట్ల కారణంగా కొన్నేళ్లుగా ఎంట్రీ-లెవెల్ కార్లు, బైకుల అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో పన్నులు తగ్గించాలని మారుతీ సుజుకీ, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. జీఎస్టీ తగ్గింపు వార్తల నేపథ్యంలో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఒక్కరోజే 4.61 శాతం మేర లాభపడటం గమనార్హం.

# ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలి

మొదటి పేజి తరువాయి

ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వలస కార్మికులకు ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు.. వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి లోకేశ్ వివరించారు. దీనికి మీ పూర్తి సహకారం కావాలని లోకేశ్ మంత్రి జైశంకర్‌ను కోరారు. ఏపీకి చెందిన సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. యూఎస్ లో అక్కడి ప్రజల తలసరి ఆదాయం 70 వేల డాలర్లు కాగా, ప్రవాసాంధ్రుల తలసరి ఆదాయం 1,26,000 డాలర్లుగా ఉందన్నారు. ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ లతో మొబిలిటీ, మైగ్రేషన్ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంలో కేంద్ర చర్యలు అభినందనీయమని, ప్రపంచ నైపుణ్య రాజధానిగా భారత్ ను తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఏపీ పూర్తి మద్దతునిస్తుందని తెలిపారు. కార్మికుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, రాష్ట్రస్థాయిలో ఆయా ఒప్పందాలను అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నైపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఏపీ ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. ఇందులో రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి జాయింట్ ట్రైనింగ్ అండ్ ఎసెస్ మెంట్ పై ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. వివిధ పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. నైపుణ్యం కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్, కొరియా, తైవాన్లతో కలిసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్ మెంట్ ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టి సారించామని వివరించారు. ఏపీ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి రాష్ట్రానికి డేటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో సంస్కరణలు..

## దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

(లోకల్ గైడ్):హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు.

# మోదీ - షాలకు ఈసీ సాయం చేస్తోంది

బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆయన ఆరోపణలు చేశారు. బిహార్‌లో ఓట్ల చోరీకి ఇది ఒక మార్గం కావచ్చని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ఎన్నికల సంఘం సహాయం చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో రాహుల్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చింది. దాంతో, ఎన్నికల కమిషనర్లపై కేసులు పెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే మోదీ, షాలకు ఈసీ సహకరిస్తోందని, ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చిందని ఆయన ప్రశ్నించారు. "ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈసీకి ఎలాంటి పక్షపాతాలు లేవు. అన్ని పార్టీలను సమానంగా చూస్తాం. ఓట్ల చోరీ అని అనవసర అనుమానాలు లేవనెత్తడాన్ని ఖండిస్తున్నాం. రాజ్యాంగ సంస్థలను అవమానించకూడదు. రాహుల్ గాంధీ వారం రోజుల్లోగా దీనిపై అఫిడవిట్ సమర్పించాలి. లేనిపక్షంలో ఆయన ఆరోపణలను నిరాధారమైనవిగా పరిగణిస్తాం" అని స్పష్టం చేశారు.

# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా..

ఢిల్లీ: దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.

బంగారం ధరలే కారణం

ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.

విభాగాల వారీగా బీమా వివరాలు

ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పందల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు. అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు. ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది. అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

# ఢిల్లీలో మంత్రి లోకేశ్...

## ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు

అమరావతి: విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు -మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. లోకేశ్ నేడు ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడతూ... ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు -మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ - 65 కీలక పాత్ర పోషిస్తుందని, ఇప్పటికే మంజూరైన హైదరాబాద్- గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు "ఎన్ హెచ్ -16 వెంట విశాఖపట్నంలో 20 కి.మీ.లు, విజయవాడలో 14.7 కి.మీ.ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్ లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఏఐ, రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగింది. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్ మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్ హెచ్ 544డి, కాకినాడ పోర్టు-ఎన్ హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాలి" అని గడ్కరీని కోరారు. బెంగుళూరు - చెన్నై (ఎన్ఇ-7) రహదారికి డైరక్టర్ కనెక్టవిటీ కోసం కుప్పం-హొసూరు - బెంగుళూరు నడుమ 56 కి.మీ.ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేశ్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్రం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

(లోకల్ గైడ్):అమరావతి: జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

(లోకల్ గైడ్):హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత, సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో పరిశ్రమలు తెలంగాణ నుంచి పారిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయిందని విమర్శించారు. ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా అని కేటీఆర్ మండిపడ్డారు.

ఇదొక "చెత్త" సర్కారు!

రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు కేటీఆర్ "ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం "ఆర్ఆర్ ట్యాక్స్" వసూళ్లలో బిజీగా ఉన్నారు! ' అని విమర్శించారు.

# భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

(లోకల్ గైడ్):ఢిల్లీ: రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది. 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. భారత్-అమెరికా మధ్య 25-29 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.

# ఏపీలో భారీ వర్షాలు..

## వాయుగుండంగా మారిన అల్పపీడనం...

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసింది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ వేర్వేరుగా సమీక్షలు నిర్వహించి, క్షేత్రస్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజుల పాటు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాలతో పాటు తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. ప్రజల ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మరోవైపు, రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కరెంట్ స్తంభాలు దెబ్బతింటే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తనకు నివేదికలు పంపాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి గట్టిగా సూచించారు.

# పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలకు పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకంపై నిర్వహించిన ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణ సేవలకు (స్త్రీశక్తి పథకం) అన్ని ప్రాంతాల్లో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని పార్టీ విభాగాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. దీనిపై సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. ప్రజల్లో పథకాలపై పెరుగుతున్న విశ్వాసం ప్రభుత్వానికి మరింత మేలు చేస్తుందని అన్నారు.

### వైసీపీ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం

వైసీపీ, అనుబంధ మీడియా ఉచిత బస్సు పథకం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందని పార్టీ వర్గాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చాయి. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు.. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నేతలకు సూచించారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకం అవ్వడం ద్వారానే ప్రభుత్వ పథకాలకు విశ్వసనీయత పెరుగుతుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# యుద్ధం ముగియాలంటే క్రిమియా, నాటో ఆశలు వదులుకోవాలి

అమెరికా: రష్యాతో యుద్ధాన్ని ముగించాలంటే ఉక్రెయిన్ రెండు కీలకమైన అంశాలను వదులుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా ఆక్రమించిన క్రిమియాను తిరిగి దక్కించుకోవాలనే ఆలోచనను, నాటో కూటమిలో చేరాలనే ఆశను విరమించుకుంటే యుద్ధం దాదాపు తక్షణమే ముగిసిపోతుందని ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సూచించారు. ఈ రోజు జెలెన్‌స్కీ, పలువురు ఐరోపా అగ్రనేతలతో వైట్‌హౌస్‌లో జరగనున్న అత్యంత కీలక సమావేశానికి ముందు ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలుచుకుంటే యుద్ధాన్ని వెంటనే ఆపవచ్చు. లేదా పోరాటాన్ని కొనసాగించవచ్చు. కానీ ఒబామా హయాంలో కోల్పోయిన క్రిమియా తిరిగి రాదు. ఉక్రెయిన్ నాటోలో చేరలేదు. కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు" అని ఆయన పేర్కొన్నారు. ఈ షరతులు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎప్పటినుంచో పెడుతున్న డిమాండ్లకు దగ్గరగా ఉండటంతో ఐరోపా దేశాల్లో ఆందోళన మొదలైంది. సోమవారం జెలెన్‌స్కీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, జర్మనీ నేత ఫ్రెడ్రిక్ మెర్జ్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ వంటి అగ్రనేతలు వైట్‌హౌస్‌కు రానున్నారు. ఈ భేటీలో పుతిన్ షరతులను అంగీకరించేలా జెలెన్‌స్కీపై ట్రంప్ ఒత్తిడి తీసుకురావొచ్చని వారు ఆందోళన చెందుతున్నారు. శాంతి ఒప్పందంలో భాగంగా అమెరికా ఎలాంటి భద్రతా హామీలు ఇస్తుందనే దానిపై స్పష్టత కోరాలని ఐరోపా నేతలు భావిస్తున్నారు. ఇటీవలే అలస్కాలో ట్రంప్, పుతిన్‌తో సమావేశమయ్యారు. ఆ తర్వాత యుద్ధ విరమణ కాకుండా పూర్తిస్థాయి శాంతి ఒప్పందంపై దృష్టి పెట్టినట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందంలో భాగంగా తూర్పు ఉక్రెయిన్‌లోని డాన్‌బాస్ ప్రాంతం (దొనెట్స్క్, లుహాన్స్క్) పూర్తి నియంత్రణను రష్యాకు అప్పగించి, బదులుగా దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాల్లో రష్యా దాడులను నిలిపివేయాలనే ప్రతిపాదనను ట్రంప్ సమర్థించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై జెలెన్‌స్కీ స్పందిస్తూ, పుతిన్ ఇచ్చే హామీల కంటే ట్రంప్ ఇచ్చే భద్రతా హామీలే తమకు ముఖ్యమని అన్నారు. మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మాట్లాడుతూ, రష్యా ప్రతిపాదిస్తున్న శాంతి కేవలం ఉక్రెయిన్ లొంగిపోవడమే అవుతుందని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలను రష్యా తీవ్రంగా ఖండించింది. ఏదేమైనా, ఈ రోజు జరగనున్న వైట్‌హౌస్ సమావేశం ఉక్రెయిన్ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి

## నిర్మలా సీతారామన్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేశ్ ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రులు జై శంకర్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలను కలిసి రాష్ట్ర ప్రాజెక్టులపై కీలక ప్రతిపాదనలు చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి

సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించిందని వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశామని, అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరామని ఆయన గుర్తు చేశారు. తప్పులు చూపితే క్షమాపణ కూడా చెబుతానని చెప్పానన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. దీనిని తప్పుపడితే బహుజనులకు వందేళ్ల వరకు న్యాయం జరగదని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలు కలిపితే రిజర్వేషన్లు 70 శాతానికి చేరుకుంటాయని అన్నారు. కానీ గత ప్రభుత్వం తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా చట్టం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టమే ఇప్పుడు అడ్డంకిగా మారిందని ఆరోపించారు

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది.అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు.ఐదు నెలలు గడిచినా



బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు?.నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించగలరా?. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది. విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే.అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం.మీ ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, రాహుల్ గాంధీది. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసింది. అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.దొంగ ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతోంది.బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారు. తప్పు చేసినవారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది.ఇది ఎంతవరకు న్యాయం. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తాం. అక్కడే కాదు.. ఇక్కడ కూడా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారు. అందరం కలిసికట్టుగా ఓట్ల చోరీకి పాల్పడేవారి భరతం పడదాం' అని వ్యాఖ్యానించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి - జిహెచ్ఎంసి చార్మినార్( సౌత్ )జోన్

జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



చార్మినార్ ( లోకల్ గైడ్ ప్రతినిధి ): ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జీ హెచ్ యం సి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. సోమవారం చార్మినార్, ఫలక్ నుమా సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటిస్తూ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. చారిత్రాత్మకమైన చార్మినార్ కట్టడం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై అధికారులతో ఆరా తీశారు. అనంతరం ఫలక్ నుమా సర్కిల్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించి బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు.



ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సౌత్ జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చార్మినార్ కట్టడాన్ని వీక్షించేందుకు వచ్చే దేశ, విదేశాలకు చెందిన పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి మరమ్మతు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. ప్రధానంగా వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. ఈ పర్యటనలో చార్మినార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత, ఏఎంహెచ్ఓ డాక్టర్ అన్నపూర్ణ, ఈ.ఈ. హరి కిషోర్, ఎలక్ట్రికల్ డి.ఈ. సత్యనారాయణ రెడ్డి,యూ బీ డి మేనేజర్ రమేష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దుందుభి నది,కేసరి సముద్రం చెరువు అలుగును పరిశీలించిన,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని కేసరి సముద్రం చెరువును, సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని పరిశీలించిన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో చెరువు తూము, అలుగు పరిశీలించిన కలెక్టర్ ముంపు ప్రాంతాల వద్ద 24/7 సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎండాబెట్ల గ్రామం నుండి నాగర్ కర్నూల్ పట్టణానికి రాకపోకలను పూర్తిగా



నిషేధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. , పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. . ఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులు, జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఏటువంటి ఇబ్బందులు తలెత్తితే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ కోరారు. మత్స్యకారులు చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిమట్టాన్ని ప్రతిరోజూ పరిశీలించి నివేదిక ఇవ్వాలని నీటిపారుదల శాఖను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తాడూరు మండల పరిధిలోని సిర్సవాడ గ్రామ పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి నది ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు తమ సూచనలు జారీ చేశారు. సిర్సవాడ, మాదారం ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వానల నేపథ్యంలో ప్రాజెక్టులు చెరువులు నిండుకుండలా మారాయని ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కాకుండాచూస్తున్నామన్నారు. .ప్రమాదకరంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. రోడ్ల మీద నీరు పూర్తి స్థాయిలో తగ్గే వరకూ ప్రజలు బయటకు రాకూడదని, సహాయక చర్యల్లో ప్రజలు అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.సంబంధిత శాఖల అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 19 (కల్వకుర్తి) తలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బహుజన విప్లవ వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రాథమిక పాఠశాలలో పండ్ల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల గౌడ సంఘము అధ్యక్షులు బత్తుల బాల కుమార్ గౌడ్ తాలూకా యువజన ఉపాధ్యక్షులు తిరుమణి రవి గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోకరాల అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమణి గణేష్ గౌడ్, మండల ప్రచార కార్యదర్శి, తిరుమణి విష్ణు గౌడ్, మండల ఉపాధ్యక్షులు, జినుకుంట్ల ప్రదీప్ గౌడ్, రావిచెడు స్వామి గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, కానం జగదీష్ గౌడ్,నాయిని లక్ష్మి కాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్, రవి డాక్టర్, నాయిని కుమార్ గౌడ్, మాదగారి మల్లేష్ గౌడ్, కానం సురేష్ గౌడ్, కానం మధు గౌడ్, కానం అల్లాజిగౌడ్, తిరుమణి రాకేష్ గౌడ్, గంగ రాములు గౌడ్, తిరుమణి శివకుమార్ గౌడ్, ఆవులుదాసు మల్లేష్ గౌడ్, గంగా శివ గౌడ్, శేఖర్ గౌడ్, గంగా నరసింహ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

# కల్వకుర్తి లో మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్

## తీవ్ర నిరసన ఖండను- అధ్యక్షులు ఆకుతోట మధుమోహన్



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ మన దేశం కోసం, మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావడం కోసం - అహింసా మార్గంలో అనేక రకాల ఉద్యమాలు, నిరాహార దీక్షలు, సత్యాగ్రహాలు చేసి ఆంగ్లేయులను తరిమి కొట్టి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొనివచ్చిన ం - మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ చర్యకు పాల్పడిన దుండగులకు తగిన శిక్ష విధించాలని.... నాగర్ కర్నూల్ ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఆకుతోట మధుమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు శాంతి యుతంగా పోరాటం చేసిన మహాత్మాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయడం చాలా మంచిదని... యుద్ధాలు, పోరాటాలు, కొట్లాటలు లేకుండా శాంతి యుతంగా ప్రయత్నం చేయాలనే సందేశం మన యువతకు, విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశం తోనే ఏర్పాటు చేసిన విగ్రహాలకు రక్షణ కల్పించాలని మరియు ఇంకా అనేక చోట్ల అనేక విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఆకుతోట మధుమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కండె సాయిశంకర్, కోశాధికారి సూరే శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీసం రాఘవేంద్ర స్వామి, జూలూరు రాఘవేందర్, మిడిదుడ్డి రాజేష్, బాదం రాజేశ్వర్, కందూరి బాల్ రాజు, దర్శి రాజయ్య, కాశంశెట్టి కోటేశ్వర్, బుశెట్టి సాయిబాబు, ఇమ్మడి దేవేందర్, కొత్ర బాలాజీ, మనుసాని రేణుక, అల్లంపల్లి సంధ్య, పూరి జ్యోతి, మనుసాని సుష్మ తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ జిల్లా కేసరి సముద్రానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టా....

బీసీ పొలిటికల్ జేఏసీ

నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున మరియు గత కొద్ది రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు కేసరి సముద్రం వరద ఉదృతం కావడంతో ఎండబెట్ల మీదుగా వెళ్లే ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి వరదను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ట్యాంక్ బండ్ నిర్మాణం చేపట్టి నాగర్ కర్నూల్ నుంచి ఎండబెట్ల వరకు నిర్మాణం జరిగిందని అది ఎండబెట్ల వరకు వచ్చే వరకు ప్రభుత్వం మారడంతో ప్రస్తుతం నాగర్ కర్నూల్ పత్రికా ప్రకటన.....

# నల్గొండ ఫోటో జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు......









నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్). ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ వారు నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీలో నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు ఫోటో జర్నలిస్టులకు రైతు భరోసా రైతులకు బోనస్ ధర ఇందిరమ్మ ఇండ్లు చేయూత రాజీవ్ యువ వికాసం తెలంగాణలో ఉత్తమ వార్త చిత్రాలు ఫోటోగ్రఫీ పోటీలలో ముచ్చర్ల విజయ్ కుమార్, ముచ్చర్ల శ్రీనివాస్ ,కారింగు శ్రీనివాస్, కారింగు వెంకన్న అవార్డులు గెలుపు పొందారు రాష్ట సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, చేతులమీదుగా 19 తారీకు మంగళవారం నాడు గ్రీన్ పార్క్ హొటల్ హైదరాబాద్ లో అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు.

# రామంతపూర్ ఘటన విషయం తెలిసి చలించిపోయిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

శోభాయాత్ర లో ఐదుగురు మృతి చెందడం

అత్యంత విషాదకరమని తన బాధను వ్యక్తం చేసిన మంత్రి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్ )రామంతపూర్ గోకులే నగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర సందర్భంగా జరిగిన దుర్ఘటనలో అయిదుగురు మరణించడం,మరికొంతమంది గాయపడ్డ విషయం తెలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చలించిపోయారు. అత్యంత విషాదఘటనగా పేర్కొంటూ తన బాధను వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గాయపడిన వారికి అందుతున్న చికిత్స,ప్రస్తుత పరిస్థితి అడిగి తెలుసుకొని,మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ యంత్రాంగానికి సూచించారు.

## మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నేతలు



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యఅని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజరైన బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై. అక్కడినుండి బైక్ ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.




ఈ సందర్భంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆందోళనకు మద్దతు మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రేష్మా బేగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, జిల్లా నాయకులు రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బహుజన రాజ్యాధికార

# జెండా ఎగురవేసిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- వర్ధన్నపేట ఎస్సై చందర్



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట ఎస్సై బి చందర్ ఇల్లంద గ్రామ శివారులోని ఆకేరు వాగు సమీపన గాల కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై చందర్ మాట్లాడుతూ మొఘల్ ల అరాచకాలను ఎదిరించి వారి సామ్రాజ్యాన్ని కూల్చి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన వ్యక్తి సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు. రానున్న కాలంలో బహుజనులు అందరూ కలిసి కట్టుగా ఉండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు సమ్మెట సురేందర్,సట్ల సూరయ్య,పోశాల వెంకన్న,సమ్మెట యాకయ్య,పెద్దగోని కవిరాజు,విగ్రహ దాతలు సమ్మెట కుమారస్వామి,సమ్మయ్య,సట్ల సమ్మయ్య, సాయిలు, కుమారస్వామి, భిక్షపతి,అనిల్, కత్తి వేణుకుమార్,గద్దం సమ్మయ్య,సట్ల సూర్యనారాయణ, మోడెం కుమారస్వామి, మడ్డి సుధాకర్, కుమారస్వామి, సమ్మెట సదాశివుడు, కిట్టయ్య, శ్రీరాములు, బూర సంపత్ గౌడ కులస్తులుదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయులుపై పోలీసుల దాడి

-11 మంది అరెస్ట్, రూ.3.62 లక్షల సొత్తు స్వాధీనం

-అరెస్ట్ అయిన వారిలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ప్రముఖ నాయకులు ఉన్నారు



కూకట్‌పల్లి, ఆగస్టు 18లోకల్ గైడ్ : బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్‌పల్లి వైష్ణవి కాలనీలోని ఓ గెస్ట్‌హౌస్‌పై ఆదివారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట నిర్వహిస్తున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆర్గనైజర్ తులసిరావు నాయకినేని (58), బాలారావు గన్నంనేని, (61), అనిల్ కుమార్ చింతపట్ల (59), భాస్కరరావు (62), శ్రీనివాసరావు తిలగ (55), కొండలరావు (72), అల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ (64), వాడేలా భాస్కర్ (60), కల్వకుంట్ల రంగారావు (57), అవధూత నాగేశ్వరరావు (61), మురళీమోహన్ కృష్ణ కుమార్ (79), తో పాటు మరికొంత మంది ఉన్నారు.



దాడిలో రూ.2.52 లక్షల నగదు,11 మొబైల్ ఫోన్ లు (విలువ రూ.1.10 లక్షలు) స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ రూ.3.62 లక్షలు అని పోలీసులు వెల్లడించారు.అరెస్టయిన వారిని, స్వాధీనం చేసిన వస్తువులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

## దేవరుప్పుల మండలంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లా శ్రీరామ్ గారి ఆధ్వర్యంలో ఝాన్సి రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



దేవరుప్పుల (లోకల్ గైడ్)టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై పాల్గొన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ఉద్ఘాటిస్తూ మాట్లాడుతూ“రక్తదానం మహాదానం. ఒక్కో వ్యక్తి రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు. జన్మదిన వేడుకలను ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరపడం సమాజానికి ఆదర్శం.ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రజాసేవా తపన అందరికీ స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనేక మంది యువత, కార్యకర్తలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. వైద్యులు, సిబ్బంది రక్తదాన శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.తరువాత మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేసి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని సత్కరించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ “నా పట్ల చూపిస్తున్న అభిమానమే నాకు ఆస్తి. ఈ ప్రేమాభిమానాలను ప్రజాసేవలో మరింత కృషి చేయడానికి బలంగా ఉపయోగించుకుంటాన. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తాను” అని తెలిపారు.జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమం, భారీగా జరిగిన కేక్ కటింగ్ వేడుకలతో దేవరుప్పుల మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.




## వాల్మీడి సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు.



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి నియోజకవర్గ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పాలకుర్తి మండలంలోని వాల్మీడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని దర్శించారు..ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తమ దంపతులతో కలిసి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.జన్మదిన వేడుకలో భాగంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ“వాల్మీడి సీతారాముల దివ్య క్షేత్రంలో ప్రత్యేక పూజలతో ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పూజలు జరపడం ఒక గొప్ప విషయంగా భావిస్తున్నాను. దేవాలయ ఆశీస్సులతో వారు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి, ప్రజాసేవలో ముందుండాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.స్థానిక నాయకులు కూడా ఝాన్సీ రాజేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్(జిల్లా ప్రతినిధి) లోకల్ గైడ్ తెలంగాణ:ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి , విద్యా శాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లా అధికారులనుద్దేశించి జిల్లా లో జరిగే స్కూల్స్ పెయిన్ టింగ్ పనులు , మైనర్ రిపేర్ పనులు, బయో మెట్రిక్ అటెండెన్స్,ప్యాడి ప్రోక్యూర్ మెంట్, విద్యుత్తు పలు అంశాల పై సంబంధిత అధికారులతో అరా తీశారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వంద శాతం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , డి ఆర్ ఓ మంగీ లాల్,ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు,ఎ ఓ పర్వీన బేగం సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు.



జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):-జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం మరియు పోలీస్ స్టేషన్ వద్దనున్న శివాలయంలో, చివరి శ్రావణ సోమవారం సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 4 గంటల నుంచే భక్తులు భారీగా హాజరై, లింగాభిషేకానికి పంచామృతాలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను అయ్యగారు శివరాజు మరియు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# శాంతి కోసం ‘నల్లగొండ’.. మానవత్వాన్ని చాటుతూ పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా వేలాదిమంది తో ప్రదర్శన.

పాలస్తీనా లో చిన్నారుల భవితవ్యాన్ని చిదిమేస్తున్న ఇజ్రాయిల్ దురహంకార దాడుల్ని ఖండించాలి.

ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుంది.

ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు కారణమౌతుంది.

వేళల్లో చిన్నపిల్లలు, మహిళలను గాజా ప్రజలను ఇజ్రాయిల్ చంపి రాక్షస ఆనందం పొందుతుంది.

వెంటనే ఇజ్రాయిల్ గాజా పై చేస్తున్న అరాచకాలను విరమింపజేయాలని డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్లగొండ పట్టణం మానవత్వాన్ని చాటుకుంది. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పాలస్తీనాకు మద్దతుగా సోమవారం చేపట్టిన ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో సాగింది. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా, ఫ్లకార్డులు, యుద్ధ మారణకాండ,పసికందులు, మహిళల మరణాలు, కండ్లకు కట్టేలా వేషధారణలతో సాగిన ప్రదర్శన ఆలోచింపజేసింది. విశ్వమానవ శ్రేయస్సు కోసం ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు...కదం తొక్కారు. ప్రపంచ శాంతికి జై కొట్టారు..పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపు మేరకు నల్లగొండ పట్టణంలో ఇజ్రాయెల్ గాజాలో చేస్తున్న జాతి హనన చర్యలకు వ్యతిరేకంగా వేలాదిమంది తో ప్రదర్శన నిరసన ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల విద్యార్థులు , సిపిఎం , సిపిఐ, మాస్ లైన్, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనలో అగ్రభాగాన నిలిచారు. వివిధ మైనారిటీ సంస్థలకు చెందిన మహిళలు, యువకులు జాతీయ జెండాలు, పాలస్తీనా జెండాలతో సంఘీభావం ప్రదర్శిస్తూ ‘సేవ్ గాజా’ అనే నినాదంతో హోరెత్తించారు. వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు పెద్ద ఎత్తున ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ ర్యాలీలో నడిచారు. మార్చ్ ఫర్ హ్యూమానిటీ పేరుతో గాజాలో పాలస్తీనా జాతి హననానికి ఇజ్రాయెల్ చేస్తున్న దుశ్చర్యలను ఖండించారు.తొలుత పట్టణంలోని ప్రతిక్ జూనియర్ కాలేజ్ నుంచి ఇక్బాల్ మినార్, ప్రకాశం బజార్ మీదుగా క్లాక్ టవర్ వరకు ఇజ్రాయిల్ పై నిరసన వ్యక్తం చేస్తూ పాలసీనకు మద్దతుగా సంఘీభావం ర్యాలీ చేపట్టారు. ముఖ్యంగా ర్యాలీలో చిన్నారుల వేషధారణ గాజాలో చిన్నారుల మృతి కాండను తెలిపే విధంగా చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నల్లగొండ గడియారం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సభలో నిర్వాహకులు ఉలేమాలు, మత పెద్దలు మాట్లాడుతూ... పాలస్తీనా, ఇజ్రాయెల్ ఘర్షణలకు కారణాలు ఏవైనా కావచ్చు. రెండు పక్షాలకూ తమవైన రాజకీయ కారణాలు ఏవైనా ఉండొచ్చు. చిన్నారులేం నేరం చేసారన్నది ప్రశ్న, మహిళలేం పాపం చేశారన్నది సందేహం, మనం అడుగుతుంది, అడగాల్సింది మానవత్వం గురించి,గాజా స్ట్రిప్ పై ఇజ్రాయెల్ దాడులు నిలువెత్తు మానవ హక్కుల ఉల్లంఘన, అక్షరాలా అన్యాయం. హింసకు పరాకాష్ఠ. ఈ దౌర్జన్యం వల్ల గాజాలో నీరు, విద్యుత్, ఆహారం, ఔషధాల కొరత తీవ్రమైందని, ఆసుపత్రులు, పాఠశాలలు ధ్వంసమయ్యాయని, పౌరులెందరో చనిపోయారని, పసి పిల్లలు మరణిస్తున్నారని, ఇప్పటి వరకు 18,500 పసి హత్యలు జరిగాయని, అనధికారిక లెక్క మొత్తం 40 వేల మంది చనిపోయారని, అధికారిక లెక్క నిజానికి గాజా స్ట్రిప్, పాలస్తీనాలోని ఒక చిన్న భూభాగం, దశాబ్దాలుగా ఇజ్రాయెల్ , పాలస్తీనా ఘర్షణలకు ఈ ప్రాంతం ప్రధాన కేంద్రం. 1948లో ఇజ్రాయెల్ స్థాపన తర్వాత, లక్షలాది పాలస్తీయన్లు గాజా, వెస్ట్ బ్యాంక్లకు వలస వెళ్లారని తెలిపారు. తమ తమ భూములను కోల్పోయారని ,ఆ తర్వాత 1967 యుద్ధంలో గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్ లాంటి ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించిందని అన్నారు.అప్పటి నుంచి అక్కడి ప్రజలు నిరంతరం అక్రమ ఆక్రమణలు, ఆంక్షలు, దాడులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. 2005లో ఇజ్రాయెల్ గాజాకు పేరుకు స్వేచ్ఛ ఇచ్చినట్టే ఇచ్చి భూమి, సముద్రం, గగనతలంపై లెక్కలేనన్ని ఆంక్షలు విధించిందని తెలిపారు .అదే “విశ్వవ్యాప్త బ్లాకేడ్”. పైగా గాజాలో ప్రజలే ఎంచుకున్న పాలకపక్షం హమాస్కు ఇజ్రాయెల్ తీవ్రవాద సంస్థ అని ముద్ర వేసిందని, ఈ ముద్రను హామాస్కు ఇతర అనేక అగ్ర రాజ్యాలు కూడా వేసాయని, ఈ నేపథ్యంలో హమాస్ 2023లో ఇజ్రాయెల్ పై దాడి చేసిందని, దానికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ గాజాపై బాంబులు కురిపించిందని అన్నారు. పాలస్తీనా లో చిన్నారుల భవితవ్యాన్ని చిదిమేస్తున్న ఇజ్రాయిల్ దురహంకార దాడుల్ని ఖండించాలని అన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం గా అమెరికా ఇజ్రాయిల్ కలసి గాజాను ఆక్రమించడానికి ప్రయత్నంలో భాగంగా ఈ యుద్ధం జరుగుతుందని యుద్ధం ప్రారంభమై రెండు సంవత్సరాలు కావస్తుందని, ఇప్పటికీ చిన్నారులు లక్ష్యంగా ప్రతి రోజు ఆకలి ఆశ చూపించి వాళ్లను కాల్చి చంపుతున్నారని ఇప్పటికి 80 వేల మందిని పొట్టలో పెట్టుకున్నారని, కేవలం అక్కడ ఉన్న ముడి సరుకుని దృష్టిలో పెట్టుకొని అమెరికా ఆడిస్తున్న నాటకం యుద్ధం చేయలేక ప్రపంచం అంతా కూడా ఖండిస్తున్నప్పుడు ఆకలి తీరుస్తామని, ఇతర దేశాలు ఇచ్చిన సామాగ్రి పంచుతామని ,వాళ్లని రప్పించి తుపాకులతో కాలుస్తున్నారని ,ఇది సిగ్గుచేటైన విషయమని ప్రపంచ దేశాలని ముక్త ఖండంతో ఖండించాలని అన్నారు.లఅమెరికా అండతో ఇజ్రాయేల్ దాడులు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం పాలస్తీన మీద జరుగుతున్న అరబ్ కంట్రీలు దాడులను ఖండించకపోవడం దారుణమని, ఇప్పటికైనా ఐక్యరాజ్య సమితి తీర్మానానికి కట్టుబడి ఇజ్రాయేల్ దాడులు ఆపాలని, పాలస్తీనాకు అన్నపాణియాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నెతన్యాహుని యునైటెడ్ నేషన్స్ యుద్ధ నేరస్తునిగా ప్రకటించిందనీ, ఇజ్రాయెల్ సైన్యాలు గాజాలో మానవతా సాయాన్ని కూడా అందకుండా చేస్తుందనీ, ఆహార పదార్థాలు, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు గురి చేస్తుందని వివరించారు. ఆసుపత్రులు, స్కూళ్ళు నివాస స్థలం పై బాంబులు కురిపించి వందలాది మంది డాక్టర్లను, వేలాది మంది పసి పిల్లలను చంపిన ఇజ్రాయెల్ చర్యలను ఖండించాలని అన్నారు. తక్షణమే యుద్ధాన్ని ఆపివేయాలని, గాజాలో ఆహార పదార్థాలు, మందులు, మానవతా సాయాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## పాలకుర్తిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



పాలకుర్తి (లోకల్ గైడ్)పాలకుర్తి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన మహానుభావుడు. సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, స్వదేశీ పరిపాలన కోసం పోరాడిన వీరుడు. ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం తరతరాలకు స్ఫూర్తిదాయకం. తెలంగాణ ప్రజలు గర్వపడే యోధుడు పాపన్న గౌడ్ గారు” అని పేర్కొన్నారు.జయంతి సందర్భంగా గౌడ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయనను స్మరించారు.అనంతరం కార్యక్రమంలో పాపన్న గౌడ్ గారి జీవిత విశేషాలను, ఆయన పోరాట గాథలను వివరిస్తూ సభ నిర్వహించారు. ప్రజల్లో ఆయన ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని, వాటిని కొనసాగించడం మనందరి బాధ్యత అని నేతలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా(లోకల్ గైడ్ తెలంగాణ )బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ గార్ల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650 లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డి ఆర్ ఓ మగ్గిలాల్,ఆర్, డి ఓ, వాసుచంద్ర,బి సి వెల్ఫేర్ అధికారి ఉపేందర్ ,జిల్లా అధికారులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం - జిల్లా కలెక్టర్.



నిర్మల్ : లోకల్ గైడ్ :కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారుసర్దార్ స్థాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమానత్వాన్ని నమ్మిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల హక్కుల కోసం పోరాడి, ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యస్ఫూర్తి నింపారని, పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం, పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఒ జీవరత్నం, డిటిఒ సరోజ, గౌడ సంఘం నాయకులు ముష్కం రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ :భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్ల చుట్టూ చెత్త, నిల్వ నీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి వివరాలు, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## న్యూ బ్లూ మోర్ టెక్స్టైల్, టైలర్ షాప్ ప్రారంభం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్లగొండ పట్టణములో గల ఎస్పిటి మార్కెట్ 176వ షాపులో న్యూ బ్లూ మూన్ టెక్స్టైల్స్ , టైలర్ షాప్ ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రారంభించినారు. విశిష్ట అతిథులుగా చిలువేరు చంద్రయ్య సిరిప్రోలు వెంకటపతి అదేవిధంగా పెద్దలు మాదగోని శ్రీనివాస్ గౌడ్ గారు పిల్లి రామరాజు , మిరియాల యాదగిరి , పంకజ్ యాదవ్ ఇతర బీసీ పెద్దలందరూ ప్రముఖులు అందరూ హాజరై ఈ యొక్క షాపు ఓపెనింగ్ కి విచ్చేసి అందరూ ఆశీర్వదించినారు. ఈ సందర్భంగా షాపు దినదిన అభివృద్ధి చెందాలని అందరూ ఆకాంక్షించినారు

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ




నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లా లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామంలో దోమల వ్యాప్తిని నివారించడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని ముధోల్ పంచాయతీ కార్యదర్శి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్లోని కేజీబీవీ పాఠశాల, ఆశ్రమ ఉన్నత పాఠశాల, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల తో పాటు ఆయా వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా దోమల బెడద పెరగడంతో ప్రజలు, విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ఫాగింగ్ చేయించి దోమల బెడదను అరికట్టడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రజలు సైతం తమ వంతు బాధ్యతగా వర్షపు నీళ్ళు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు.

## సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ స్పందన సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వో పీ రిజిస్టర్ లో జ్వరాలకు సంబంధించి నమోదు, రికార్డ్స్ పరిసీలించారు. ల్యాబ్ నందు రికార్డు లను తనకి చేసి ల్యాబ్ టెక్నీషియన్ కు ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా వేరు వేరు రిజిస్టర్ లు నమోదు చెయ్యాలని సూచించారు. టీ హబ్ కి ప్రతి జ్వర పీడితులకు సంబందించిన రక్త నమూనాలు తప్పకుండా పంపాలని,ఐఎల్ఆర్ కు సంబందించిన రికార్డ్స్ ని పరిశీలించారు. లేబర్ వార్డ్ లో కాన్పు అయిన తల్లులకు వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు మ. ఈడీడీ కి ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీని ముందుగానే కాన్పు కొరకు పీ హెచ్ సీ రమ్మని చెప్పాలని, వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, రాపిడి ఫీవర్ సర్వే తప్పకుండా చేయవలెను సూచించారు. ఆర్ఎంపీ తో మీటింగ్ పెట్టి చిరు వ్యాధులకు మాత్రమే చికిత్స చెయ్యాలని, జ్వర పీడుతుల రికార్డ్ తప్పకుండా పెట్టుకోవాలని ,ఏదైనా ప్రమాదకర లక్షణాలు ఉన్న వారు వస్తే తప్పకుండా పీ హెచ్ సీ పంపాలని, ఆర్ఎంపీలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ స్పందన, పీ హెచ్ సీ డాక్టర్స్,డాక్టర్ దివ్య నయన, డాక్టర్ నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రత బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలి వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కే. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా( లోకల్ గైడ్ తెలంగాణ )గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ కోసం, గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన ఆన్లైన్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ కే. నారాయణ రెడ్డి, ఐ.పి.ఎస్. గారు కోరారు. ఈ ఆన్‌లైన్ నమోదు కేవలం భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం మాత్రమేనని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి మండపం యొక్క సమాచారం అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకోవడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు.మండప నిర్వాహకులు తమ కంప్యూటర్లు లేదా మొబైల్ ఫోన్‌ల ద్వారా అనే లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి కోసం ఒక సరళమైన ప్రక్రియ అని వివరించారు.గణేష్ మండప నిర్వాహకులకు ఎస్పీ గారు సూచించిన ముఖ్య నిబంధనలు, జాగ్రత్తలువిద్యుత్ భద్రత: షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నివారించడానికి, మండపంలో మంచి నాణ్యత గల వైర్లు మరియు విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ సరఫరా జాగ్రత్తగా ఉండేలా చూడాలి.మండపం వివరాలు: మండపం కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి పేర్లు, ఫోన్ నెంబర్లను మండపం వద్ద సులభంగా కనిపించేలా ప్రదర్శించాలి. అలాగే, స్థానిక పోలీస్ స్టేషన్ మరియు పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలి.డీజేలు నిషేధం: మండపాల్లో డిజేలను, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు. షెడ్ నిర్మాణం: విగ్రహం ప్రతిష్ఠించే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, నాణ్యమైన, పటిష్టమైన షెడ్ ఏర్పాటు చేయాలి.నిఘా: మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చూసుకోవాలి. ఇది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. క్యూలైన్లు: భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని, క్యూలైన్లను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి.అగ్నిమాపక జాగ్రత్తలు: అగ్నిప్రమాదాలను నివారించడానికి మండపం వద్ద ఇసుక బకెట్లు, నీరు లేదా చిన్న అగ్నిమాపక యంత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలి.పాయింట్ పుస్తకం: నిర్వాహకులు తప్పనిసరిగా ఒక పాయింట్ పుస్తకాన్ని నిర్వహించాలి. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారు.అనుమానాస్పద వస్తువులు/వ్యక్తులు: మండపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.వదంతులను నమ్మవద్దు: సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి తప్పుడు సమాచారాన్ని, వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100కు, లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు కాల్ చేసి సమాచారం పొందాలని ఎస్పీ తెలిపారు.

## నేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ప్రాంతాలను పర్యటించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు.

వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన,సమీక్షా సమావేశం ఏర్పాటు.



నిర్మల్ : లోకల్ గైడ్ :రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు నిర్మల్, ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తారు.

**19-08-2025 (మంగళవారం)**

ఉదయం 10:00 గంటలకు: నిర్మల్ జిల్లాకు చేరుకుంటారుఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు:నిర్మల్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.ఐడిఓసీ నిర్మల్‌లో వరదలపై సమీక్షా సమావేశం.మధ్యాహ్నం 1:00 గంటలకు: నిర్మల్ నుండి ఆదిలాబాద్ జిల్లా బయలుదేరుతారు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 6:00 వరకు:ఆదిలాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.ఆదిలాబాద్‌లో వరదలపై సమీక్షా సమావేశం.సాయంత్రం 6:30 గంటలకు: ఆదిలాబాద్ నుండి కుమ్రం భీం - ఆసిఫాబాద్ జిల్లా బయలుదేరుతారు

**20-08-2025 (బుధవారం)**

ఉదయం 8:40 నుండి మధ్యాహ్నం 1:00 వరకు:ఆసిఫాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన.ఐడీఓసీ (ఆసిఫాబాద్) వరదలపై సమీక్షా సమావేశం.మధ్యాహ్నం 2:00 గంటలకు: ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్ బయలుదేరుతారు. ఈ పర్యటనలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యక్ష పరిశీలన చేసి, పరిస్థితులపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమీక్ష నిర్వహిస్తారు.

## కలెక్టర్ గారు మా కాలనీ కి రండి మా బాధలను చూడండి

బురదలో కురుకుపోయిన బీసీ కాలనీ

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :17వ వార్డు బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు అన్నారు సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని కాలనీలో సమస్యల పరిష్కారం కోసం పాలకులు ఎలాంటి శ్రద్ధ పెట్టకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిసి రోడ్లు వేయకపోవడం వల్ల నడవడానికి కూడా రావడంలేదని వర్షం వస్తే బురుతమయం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని సిసి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు ఇవ్వాలని , ఇంటి నెంబర్లు లేవని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని కాలనీ లోకి రావడానికి దారికి అడ్డంగా గోడం నిర్మించాలని దాన్ని తొలగించాలని ఆయన అన్నారు అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్న సమస్య పరిష్కరించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గత కొద్ది రోజుల వర్షాల వల్ల ఇంట్లో నుంచి బయటికి రావాలంటే రాలినటువంటి దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు కలెక్టర్ ప్రజా ప్రతినిధులు కాలనీ సందర్శించాలని ఆయన డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం జరగకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కే గీత నాయకులు మధు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).సమాచార హక్కు పరిరక్షణ సమితి , ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జయంతి సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన సర్వాయి పాపన్న,, స్వతంత్ర భావాలు కలిగి చట్టాలు లేని రోజుల్లో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పోరాడిన యోధుడిగా పేర్కొంటూ బీసీ సంక్షేమ శాఖ సర్దార్ పాపన్న జయంతి వేడుకలు అధికారంగా జరపడానికి నిర్ణయించడం హర్షించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి సమితి సభ్యులు హాజరైనారు.

## చారకొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్ట్ 19 (కల్వకుర్తి) చారకొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో %ఖ=ఖ% ఫంక్షన్ హాల్లో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ గారు మర్రి జనార్దన్ రెడ్డి గారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దు మేమున్నామని భరోసా ఇచ్చారు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంతమంది పోయిన ఏం కాదు మన పార్టీ బలంగా ఉంది రాబోయే కాలంలో మన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మనం అధికారులకు వస్తాం కార్యకర్తలు కానీ నాయకులు గాని ఎవరు ఇబ్బంది పడొద్దు ఏ ఇబ్బంది వచ్చినా ఏ కష్టం వచ్చినా మేము మీ ముందుంటాం రాబోయే రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో మన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుస్తారు కలిసికట్టుగా అందరం కలిసి స్థానిక ఎలక్షన్లో మన అభ్యర్థులను గెలిపించుకుందాం ఎవరు అధైర్య పడొద్దు ధైర్యంగా ఉందామని ఈ సందర్భంగా తెలియజేశారు సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు మాజీ సర్పంచ్ యాతం శ్రీను మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్ కమలాకర్ రావు సలీం గజ్జ యాదయ్య జంగయ్య రమేష్ జగపతి తిరుపతయ్య శ్రీరాములు చండీశ్వర్ గౌడు బిక్షపతి రియాజు శేఖర్ రామస్వామి రామకృష్ణ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల కుంటను పునరుద్ధరించి - ఎన్ఓసి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి

వినతిపత్రం ఇచ్చిన రాజాపూర్ యువకులు



రాజాపూర్ ఆగస్టు 18:(లోకల్ గైడ్):రాజాపూర్ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెం.284, విస్తీర్ణం 09-30 గుం.ల సిక్కం ల్యాండ్ నాగుల కుంట చెరువు, ఈ పొలం యొక్క మార్కెట్ విలువ దాదాపు 50 కోట్ల పైనే వుంటుంది. గత ప్రభుత్వంలో రాజాపూర్ గ్రామానికి చెందిన కొందరు బి.ఆర్.ఎస్ నాయకులు నాగుల కుంట చెరువును పూర్తిగా ధ్వంసం చేసి, వెంచర్ చేసి ప్లాట్లు విక్రయించినారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులకు ప్రజావాణిలో పిర్యాదు చేయడం జరిగింది. పిర్యాదు అనంతరం అధికారులు విచారణ చేయగా చెరువు భూమిని అక్రమించడం వాస్తవమేనని రుజువైయినది. చెరువు ధ్వంసం చేసిన విషయమై స్థానిక పోలిస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్. కూడా నమోదు అయ్యినది. వెంచర్లో ఈ మధ్య కాలంలో అధికారులు వెంచర్ రాళ్ళు కూడా తొలగించారు. పై విషయాలన్ని పరిగణలోకి తీసుకొని అక్రమ మార్గంలో ఎన్ఓసి ఇచ్చిన అధికారులను గుర్తించి, శాఖాపరమై చర్యలు తీసుకొని చెరువు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని హైదరాబాదులో ఆక్రమనలకు గురైన బతుకమ్మ కుంట పూనరుద్ధరించినట్లు ప్రజల ప్రయోజనార్థం త్రాగు, సాగు నీరుగా పనికొచ్చె రాజాపూర్ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెం 284 విస్తీర్ణం 9-30గుం.ల గల నాగుల కుంటను పూనఃరుద్దరించలని కె.వెంకటయ్య తండ్రి బాలయ్య సామాజిక కార్యకర్త ముద్దిరెడ్డిపల్లి గ్రామము, ఆదిత్య తండ్రి నర్సిములు, బి.జె.వై జడ్చర్ల నియోజకవర్గ కన్వీనర్ రాజాపూర్ కు చెందిన వీరు సోమవారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే రాజాపూర్ తహసిల్దార్ కు సంబంధిత సర్వే నెంబర్ సర్వే చేసి బౌండరీస్ ఫిక్స్ చేయాలని ఆదేశాలు దారి చేశారు.

## ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలి,

నేటి ప్రజావాణి కి 30 ఫిర్యాదులు,..

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదేశించారు. కిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పంపించవద్దని, ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు, ఫిర్యాదు దారుల సమస్యలపై వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ లు పి అమరేందర్ దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 30 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఎంతో కీలకంగా భావించే ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలు తీర్చేందుకు ముందు వరుసలో ఉండాలన్నారు . ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30, గంటల వరకు ప్రజావాణిలో తప్పక ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎవరికైనా అత్యవసరమైన పని ఉంటే, ముందుగానే తమ దృష్టికి తేవాలని సూచించారు. తమ అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్హాజర్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం



గద్వాల, లోకల్ గైడ్: జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి సందర్భంగా సోమవారం బీజేపీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ గీత సెల్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ.. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. భారత తొలి తెలుగు విప్లవ వీరుడు, మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి అందరికీ పండుగ లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవదాస్, జిల్లా ఉపాధ్యక్షుడు డబ్బులేటి నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు శ్యామ్ రావ్ మధు గౌడ్, పవన్ కుమార్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, గోవింద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అదృశ్య ఆయుధంగా జియోస్పేషియల్ టెక్నాలజీ

గీతం ఆతిథ్య ఉపన్యాసంలో

స్పష్టీకరించిన ఇస్రో మాజీ శాస్త్రవేత్త వై.పద్మజ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఆధునిక యుద్ధంలో జియోస్పేషియల్ టెక్నాలజీని 'అదృశ్య ఆయుధంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ సీనియర్ శాస్త్రవేత్త, ట్రిబుల్ ఐటీ పీహెచ్ డీ స్కాలర్ వై.పద్మజ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'జియో- స్పేషియల్ ఆపరేషన్స్, రిమోట్ సెన్సింగ్ యొక్క అనువర్తనాలు' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు.అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ..జియోస్పేషియల్ సాంకేతికత శత్రు స్థావరాలు, అక్కడి భూభాగ పరిస్థితులు, నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించే ప్రణాళికలను రచించడానికి తోడ్పడుతుంద ని చెప్పారు. జియో భూమిని సూచిస్తుందని, స్పేషియల్ అనేది భూమిపై ఉన్న వస్తువుల రేఖాగణిత లక్షణాలను సూచిస్తుందన్నా రు. నిర్ణయం తీసుకోవడం, ట్రాఫిక్ నిర్వహణ, పట్టణ- మౌలిక సదుపాయాల ప్రణాళిక, హిమానీనద పర్యవేక్షణ, ఎడారీకరణ, అటవీ నిర్మూలన అధ్యయనాలు, కాలుష్య ట్రాకింగ్, సరిహద్దు నిఘా, సముద్ర భద్రతలో జియోస్పేషియల్ టెక్నాలజీల కీలక పాత్రను ఆమె వివరించారు. రియల్ టైమ్ జియోస్పేషియల్ మ్యాపింగ్ ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీ, రైడ్-షేరింగ్ ప్లాట్ ఫాముల వంటి ఆధునిక అనువర్తనా లకు శక్తినిస్తుందని పద్మజ తెలిపారు. లాజిస్టిక్స్ కంపెనీలు తమ రవాణా మార్గాలను మెరుగుపరచడా నికి, ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి జియోస్పేషియ ల్ విశ్లేషణలను ఎలా ఉపయోగిస్తాయో ఆమె వివరించారు. 1957 నుంచి అంతరిక్ష శిథిలాల సవాళ్ల గురించి పద్మజ ప్రస్తావిస్తూ, వాటిని సరిగా నిర్వహించక పోతే, అవి భవిష్యత్ అంతరిక్ష కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. జూలై 30న శ్రీహరికోట నుంచి ఇస్రో జీఎస్ఎల్వీ-ఈ16 ద్వారా జరిగిన ఎన్ఐఎస్ఏ ఆర్ ఉపగ్రహ ప్రయోగం గురించి, మానవ జీవితాన్ని, ప్రపంచ స్థిరత్వాన్ని గణనీయంగా పెంచుతున్న ఇతర కమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల గురించి ఆమె విద్యార్థులకు విడమరిచి చెప్పారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఈ ఆతిథ్య ఉపన్యాసం ముగిసింది.తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించడంతో పాటు విద్యార్థులకు పరిచయం చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జన్మదిన వేడుకలు

-పాల్గొన్న..పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ ఆల్విన్ చౌరస్తా రోడ్డు వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న మొట్టమొదటి బహుజన చక్రవర్తి, ఆయన పోరాటం, త్యాగం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. గోల్కొండపై బహుజన జెండాను ఎగరేసిన పాపన్న జీవితం అపూర్వమని గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బలహీనుల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు పాపన్న

### - అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.

గద్వాల, లోకల్ గైడ్ :బడుగు బలహీనుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ తో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్పవీరుడని అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ కేవలం ఒక వీరయోధుడే కాకుండా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సమాజ సంస్కర్త అని అన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పేదల కోసం ఆయన చేసిన త్యాగం, అన్యాయ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యం, నిజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అచంచల ధైర్యసాహసాలతో పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అర్పించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సమానత్వం,ఆత్మగౌరవం, న్యాయం కోసం ఆయన శాశ్వత ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించు కోవడం ప్రతి తరానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిశిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో రెండు పడక గదుల (డబుల్ బెడ్ రూమ్) ఇళ్ళను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు అన్ని హంగులతో మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ మాసం మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ప్రారంభోత్సవం చేసే విధంగా మిగిలి ఉన్న అన్ని పనులను వారం రోజులలో పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని దాదర్ పల్లి వద్ద నిర్మించిన 715 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలని, విద్యుత్తు, కుళాయిలకు నీటి కనెక్షన్లు, పెయింటింగ్ పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ పునఃపరిశీలించుకుని లబ్ధిదారుల మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సముదాయాల వద్ద రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధం పనులను చేపట్టి సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభోత్సవానికి అన్ని హంగులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డి.ఈ. కాశీనాథ్, ఈ.ఈ పి.ఆర్ దామోదర్, విద్యుత్ శాఖ డి ఈ తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 40 ఫిర్యాదులు



గద్వాల, లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేషుడి దర్శనానికి కే ఎల్ ఆర్ కు ఆహ్వానం

### ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించాలని కోరిన ఉత్సవ కమిటీ సభ్యులు



గణేష్ దర్శనానికి వచ్చే వీఐపీ, సామ్యాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి -కిచ్చెన్న లక్ష్మారెడ్డి రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): బాలాపూర్ గణేషుడి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. అంగరంగ వైభవంగా ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు బాలాపూర్ విఘ్నేశ్వరుడికి విశేష పూజలు అందిస్తామని కేఎల్ఆర్ కు తెలిపారు. విగ్నేశ్వరుడి దర్శనార్థం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకటి శ్రీహరి సహా ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించాలని లక్ష్మారెడ్డిని ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి కోరారు. సెప్టెంబర్ 5న ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లంబోదరుడి లడ్డూ వేలం పాట అశేష జనవాహిని మధ్య జరగనుందని బాలాపూర్ కాంగ్రెస్ నేతలు ఏల్మేటి అమరేందర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, శ్రీధర్ సహా పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఐపీలు, సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సరస్వతి ని కేఎల్ఆర్ కోరారు. స్వచ్ఛందంగా బాలాపూర్ బొజ్జగణపయ్యకు సేవలు అందించాలని కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్న సూచించారు.

# ఐటీఐల్లో విద్యార్థుల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలి,

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,






నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ : నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, మన్ననూర్ లో ఉన్న ఐటీఐ,(ఏ.టీ.సీ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాలను పెంచేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. విద్యార్థులు ఐటీఐలలో నమోదు చేసుకోవడాన్ని జిల్లా అధికారులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశం మందిరంలో ఐటిఐ లో ఖాళీల భర్తీకై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు పి అమరేందర్ దేవ సహాయం లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నమోదు అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని యువతను ఆ కోర్సులలో అధికారులు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు, కల్వకుర్తి పట్టణంలోని ఐటీఐలలో 2025-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఐటీఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్లలుగా మారిపోయాయని, అత్యాధునిక మౌలిక వసతులు, ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీస్ సహకారం మరియు ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో తెలంగాణ యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లకు మంచి నైపుణ్య శిక్షణకు యువత నమోదు కావాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న రెండు ఐటీఐలలో ఒక్కో ఐటీఐల్లో కల్వకుర్తి, మన్ననూర్ ఏటీసీ కోర్సులకు దరఖాస్తులు ఆన్లైన్లో కొనసాగుతున్నాయని, అదేవిధంగా ఐటిఐ కోర్సులకు కల్వకుర్తి ఐటిఐలో సీట్లు, మన్ననూరు ఐటీఐ ల్లో ఖాళీలు గా ఉన్న సీట్ల భర్తీ కోసం డిఆర్డిఏ, మెప్మా, స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించి గ్రామస్థాయి, పట్టణ స్థాయిలలో నమోదుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో పదో తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉండే విద్యార్థులను గుర్తించి, ఐ టి ఐ లో నమోదు చేస్తే వారి అభ్యున్నతికి పాటు పడేలా కృషి చేసిన వారు అవుతారని తెలిపారు. ముఖ్యంగా వివిధ సంక్షేమ శాఖల అధికారులు జిల్లాలోని యువతీ, యువకులకు అవగాహన కల్పించి నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాల ని, ఐటిఐ లో నమోదు శాతం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా టీ- జి.ఏ.టీ.ఈ వైస్ చైర్మన్, చంద్రశేఖర్ గౌడ్, జిల్లా కన్వీనర్ మన్ననూర్ ఐటీఐ ప్రిన్సిపల్ యస్ పి లక్ష్మన్ స్వామి, మెంబర్, ఐటీఐ కల్వకుర్తి ప్రిన్సిపల్ జి.జయమ్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి, మెంబర్ బి.రాఘవేంద్ర సింగ్, జిల్లా కార్మిక శాఖ అధికారి జె.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.



రాజాపూర్ ఆగస్టు 18:(లోకల్ గైడ్):రాజాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో సోమవారంబడుగు, బలహీన వర్గాల నాయకత్వ పటిమను ప్రపంచానికి చాటిన నాయకుడు పరాయి పాలకుల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తో పాటు పలువురు గౌడ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి బాలానగర్ ఏఎంసి వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలందరికీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జన్మదిన శుభాకాంక్షలుకళ్ళు గీస్తే ఏమొస్తది కొడితే గోల్కొండ కిల్లానే కొట్టాలనే లక్ష్యంతో కేవలం 3,000 మంది సైన్యంతో మొగల్ సామ్రాజ్యాన్ని హస్తగతం చేసుకొని గోల్కొండ కిల్లానీ ఏడు నెలల పాటు



ఏలినవిప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. అనంతరం గౌడ సంఘాల నాయకులు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన గౌడ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు,

### సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లా**లోకల్ గైడ్** :బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,%ొ% పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అన్యాయం, దౌర్జన్యాలకు ఎదురొడ్డి, ప్రజల హక్కుల సాధన కోసం పోరాడిన ధీశాలి సర్వాయి పాపన్న ను కలెక్టర్ స్మరించుకున్నారు. ఆయన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, హక్కుల సాధనలో పాపన్న గౌడ్ చూపిన ధైర్యం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని , బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, కుల సంఘాల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం,ఆగస్టు : లోకల్ గైడ్ :సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పీ శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు. కుల వివక్ష లేకుండా, సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జీ జ్యోతి, డీసీహెచ్ఎస్ డా రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, జి శంకర్ రావు, ఎన్ స్వరూప, ఎం లింగయ్య, ఎన్ సురేష్, ఎ కృష్ణ, డీ ఉపేందర్, జీ వెంకన్న, జీ ఎస్ వాసు, వెంకటప్పయ్య, జీ గోపగాని శంకర్ రావు, ఎం మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్, పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం,ఆగస్టు : లోకల్ గైడ్ :సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పీ శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు. కుల వివక్ష లేకుండా, సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జీ జ్యోతి, డీసీహెచ్ఎస్ డా రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొమ్మా రాజేశ్వర రావు, జి శంకర్ రావు, ఎన్ స్వరూప, ఎం లింగయ్య, ఎన్ సురేష్, ఎ కృష్ణ, డీ ఉపేందర్, జీ వెంకన్న, జీ ఎస్ వాసు, వెంకటప్పయ్య, జీ గోపగాని శంకర్ రావు, ఎం మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్, పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి- రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. సోమవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి జిల్లాలకు సంబంధించి గణేష్ ఉత్సవాలు నిర్వాహణ పై అదనపు కలెక్టర్లు, డిసిపిలు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, వాటర్ వర్క్స్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈ నెల 27వ తేది నుంచి సెప్టెంబర్ 6వ తేది వరకు నిర్వహించే గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటు నిబంధనలకు లోబడి ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద ఎటువంటి విద్యుత్, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. నిమజ్జనం చేసే సమయంలో చెరువుల వద్ద లైటింగ్, క్రేన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, శానిటేషన్ చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాల్లో కావాల్సినపోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతి భద్రతల మధ్య శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భువనగిరి అదనపు కలెక్టర్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, విద్యుత్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్స్, పోలీసు అధికారులు, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వెల్దండ మండలం కొట్ర గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 19(కల్వకుర్తి ) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందునమ్మా ఇండ్లు ఎస్ సీ ఎస్ టి బి సి మైనార్టీల అగ్రవర్ణాల పేదలకు నిజమైన లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారో వాళ్ళని ఎంపిక చేసి పార్టీలకు అతీతంగా లబ్ధిదారులాను గుర్తించి ఫస్ట్ విడుత లో కొట్ర గ్రామానికి దాదాపు 20 ఇండ్లను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కొట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పొనుగోటి రవీందర్ రావు ఆధ్వర్యంలో ముగ్గు పోయడం జరిగింది , లబ్ధిదారుడు ఎండి నజీరుద్దీన్ ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కావటి ఆంజనేయులు షాంపూరి అల్లాజీ షాంపూరి వెంకటయ్య పద్మ మైనార్టీ నాయకులు ఎండి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే ప్రజలకు రాకపోకల ఇబ్బందులు

**బీఎస్పీ అధికారంలోకి వస్తే భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది**

**కొండా చరణ్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు**



ములుగు జిల్లా వెంకటాపురం : లోకల్ గైడ్ :వెంకటాపురం మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో బీ ఎస్ పీ భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో పలు గ్రామాలను పార్టీ ఆధ్వర్యంలో పర్యటించారు. భారీ వర్షాల కారణంగా అనేక గ్రామాలు వంతెనల మునిగిపోయి గ్రామాలు రాకపోకల బందు అయ్యాయని, ప్రకృతి వైపరీత్యాలతో కొన్ని గ్రామాలు రాకపోకలు బంద్ అయితే ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అనేక గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయన్నారు. వెంకటాపురం మండలం కేంద్రంలోని కంకల వాగు వద్ద వంతెన అసంపూర్ణంగా వంతెనని నిర్మించకుండా వదిలిపెట్టడం వల్లనే ప్రజలు ఈ రకమైన ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. వంతెన నిర్మాణం కాని కారణంగా నాలుగు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ప్రజలు బలవ

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిశీలించి సాధ్యమైనంత వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుంచిఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసిస్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారంనిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులనుసత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్జీలను పెండింగ్ లోపెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికిమొత్తం (70) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులనుపరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ - 39మున్సిపల్ శాఖ - 6ఎడ్యుకేషన్ - 9ఇంటర్మీడియట్ బోర్డు - 6సివిల్ కోర్టు - 1పోలీసు శాఖ - 2డీఆర్ డిఓ (పెన్షన్)- 2ఎంపిడివో - 1పంచాయతీ రాజ్ - 2హౌసింగ్- 1వ్యవసాయ శాఖ - 1 దరఖాస్తులు అందాయి.అనంతరం జిల్లా స్థాయి అధికారులతో



సమన్వయ సమవేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయిలో యూరియా వాడకంపై కెమికల్స్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన సదస్సును ఆదర్శరైతులు, డీపీఓలు గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలని అన్నారు. ఫర్టిలైజర్ వాడకంలో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయని వాటిని వాడితే కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా వన మహోత్సవంలో ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఆయా స్థాయిలోని ఇండ్లకు పేమెంట్స్ త్వరితగతిన అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్). అంగన్వాడీ కేంద్రాలలో ఆరు నెలల నుండి మూడు సంవత్సరాలు , గర్భిణీ బాలింతలు పౌష్టికాహారం తీసుకునే సందర్భంగా పోశం ట్రాకర్ యాప్ లో కొత్తగా ఫేస్ క్యాప్చర్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,డి డబ్ల్యు ఓ కృష్ణవేణి లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించే సమయంలో ఫేస్ క్యాప్చర్ వన్ టైం పాస్వర్డ్ యొక్క ధ్రువీకరణతో ఆధార్ నెంబర్ అనుసంధానించబడిన మొబైల్ నెంబర్ కు పంపుతారు ఏ ఇతర కారణాల వలన నమోదు కానీ ఎడల పౌష్టికాహారం అందించే లిస్టు నుండి పేర్లు తొలగించబడుతాయి దీనితో పోషకాహారం అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ విధానం ద్వారా సరైన నెట్వర్క్ లేక నమోదు కాలేకపోతే పోషకాహారం అందకుండా పోతుందని అన్నారు. ఆ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకే ఆన్లైన్ యాప్ ఉండేలా చర్యలు చేపట్టాలని అంగన్వాడీ రిపోర్టింగ్ డిజిటలైజేషన్ సిస్టం అమలుకు ముందు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కంప్యూటర్, ల్యాప్టాప్ ,5జి నెట్వర్క్ తో కూడిన మొబైల్ ఫోన్లు అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉచిత వైఫై కనెక్షన్ లేదా డేటాకు తగిన మొత్తం డబ్బులు చెల్లించాలని కోరారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం ఆధార్ ధ్రువీకరణ ఎఫ్ ఆర్ ఎస్ తో సంబంధం లేకుండా లబ్ధిదారులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా ఐసిడిఎస్ ను ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా స్థానంలో కార్పొరేట్లకు జోక్యం కల్పిస్తూ విద్యార్థులకు సైన్స్ కాకుండా మూఢనమ్మకాలను పెంచే పోషించే విధంగా ఈ విద్యా విధానంలో మార్పులు చేశారని అన్నారు. ఈ ప్రమాదకరమైన చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థి సంఘాలు అంగన్వాడి సంఘాలు మేధావులు ప్రజాస్వామ్యవాదులు రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు నిరసనలు పోరాటాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. నూతన జాతీయ విద్యా విధానం చట్టం, ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీవిద్య ద్వారా రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించడం అన్యాయమని అన్నారు ఇది ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు పేద ప్రజలకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో అంగన్వాడీలకు కనీస వేతనం 18000 ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు రెండు లక్షలు ఆయనకు లక్ష రూపాయలు చెల్లించాలని సామాజిక భద్రతా పెన్షన్ అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పై అంశాల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు ఈ సంవత్సరం అక్టోబర్ రెండు నాటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్న అంగన్వాడీ వ్యవస్థ స్కీం వర్కర్ గా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, కార్యదర్శి బొందు పార్వతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి జిల్లా నాయకులు మణెమ్మ, ప్రమీల, సరిత దాడి అరుణ, పద్మ ,లతీఫా ,జ్యోతి, చంద్రమ్మ ,లలిత ,ఫాతిమా, శోభ విజయ నీలిమ మరియమ్మ లక్ష్మీ స్వప్న, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, లకపక రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొట్టమొదటి తెలంగాణ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న.,,,



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతినీ సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రం 11వ వార్డు కతాల గూడెంలో నిర్వహించారు. తెలంగాణ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న375వ జయంతి, విగ్రహావిష్కరణ మొదటి వార్షికోత్సవం సందర్భంగా పాపన్న గౌడ్ యూత్ అధ్యక్షులు పాలకూరి సంతోష్ గౌడ్ అధ్యక్షతన కేక్ కటింగ్ చేసి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు దండెంపల్లి సత్తయ్య గౌడ్ లు మాట్లాడుతూ కాకతీయుల పాలన అంతమై 300 ఏండ్ల తర్వాత క్రి:శ 1650 నుంచి 1709 వరకు పాపన్న ప్రస్తావం కొనసాగింది అన్నారు. క్రి:శ 1650 ఆగస్టు 18న ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుతం జనగాం జిల్లా రామనాథపాల్లి మండలం ఖిలాష్ పురం లో గౌడ కుటుంబంలో జన్మించాడు. బతుకుతెరువు కోసం పాపన్న పశువులుగాస్తు తన తల్లిదండ్రులు సర్వమ్మ ధర్మన్న కోరిక మేరకు కల్లుగీస్తూ వృత్తిని చేపట్టాడు అన్నారు. మొగలు చక్రవర్తుల పాలనలో రాజ్యాధికారం కోసం కులం హత్యలు అంతరగత కుమ్ములాటలు కొనసాగుతున్న



తరుణంలో గ్రామ అధికారులుగా ఉన్న పౌజుదారులు అధికారులు ప్రజలను ఎన్నో విధాలుగా ప్రజలు పీడించేవారు అన్నారు . ఈ ప్రాంతంలో అణగారిన వర్గాల జీవనం దుర్భంగా మారింది పన్నులు వ్యక్తి విధానంతో శ్రమదోపిడి నిరంతరం సాగిస్తూ వచ్చింది. ఈ పరిణామాలుని పాపన్న పై ప్రభావం చూపాయి అన్నారు. తన కుటుంబ జీవనం విధానం ఆనాటి సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు పాపన్న రాజ్యం వైపు నెట్టివేశాయి, తన సవాసగాళ్లు చాకలి సర్వనా, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు ,దూదేకుల పీరు ,కొత్తవల మీరు సాహెబ్ వంటి ప్రధాన అనుచరులతో సమావేశంలో చేశాడు. సమరానికి పూనుకున్నాడు అన్నారు.తన తల్లి దాచిన సొమ్ముతో ఆయుధాలను సమకూర్చుకున్నాడు. ధనవంతుడు దగ్గర ఉన్న ధనాన్ని కొల్లగొట్టి పేదలకు పంచాడు .1675 ప్రాంతంలో కరీంనగర్ జిల్లా సర్వాయి పేటలో 1698లో ప్రాంతంలో తాటికొండలు 1700 నుండి 1705 వరకు ఆ ప్రాంతంలో ఖిలాష్ పురం కోటను నిర్మించి పాలన సాగించాడు అన్నారు . తాటికొండ నుంచి ప్రారంభమైన పాపన్న ప్రస్థానం ఆనాటి నల్లగొండ బోనగిరి సర్కార్ నేడు జనగాం జిల్లా ఖిలాసపురంలో నిర్మించి కోటను కేంద్రంగా చేసుకొని తెలంగాణ అంతా విస్తరించింది అన్నారు . క్రి:శ 1708లో వరంగల్ కోటను భువనగిరి కోటలను ఆక్రమించాడు క్రీస్తు 1709 ఆరంభంలో గోల్కొండ కోటను జయించాడు .సుమారు 30 సంవత్సరాలు పాలన చేశాడు ప్రజలందరి చేత సర్దార్ అనిపించుకున్నాడు పాపన్న నిర్మించుకున్న కోటాలో సర్వాయిపేట తాటికొండ ఖిలాష్ పురం ఆక్రమించిన కోటలను వరంగల్ కోట బోనగిరి కోట లాంటివి నేటికీ సజీవ సాక్షిగా మన కండ్ల ముందు కనిపిస్తున్నాయి అన్నారు. పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బహుజన రాజ్యాధికారం కోసం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో కతాల గూడెం లో ఉన్న పాపన్న విగ్రహం దగ్గర ప్రభుత్వం అధికారికంగా జయంతి వర్ధంతిలు జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండి పై సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తూ ప్రతి గ్రామంలోనూ మండల కేంద్రంలోనూ జిల్లా కేంద్రంలోనూ సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గౌడ జాతి ముద్దుబిడ్డలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్లుగా ఎంపికైన ముచ్చర్ల విజయ్ ,ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, కారింగ్ వెంకన్న ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెట్ల వెంకటేశం మాజీ సర్పంచులు గుజ్జుల జనార్దన్ రెడ్డి అయితగోని యాదయ్య మాజీ కౌన్సిలర్లు దండేపల్లి సత్తయ్య కంకణాల నాగిరెడ్డి పాపన్న యూత్ కార్యదర్శి పజ్జూరి ప్రదీప్ గౌడ్, కోశాధికారి దండెంపల్లి అనిల్ గౌడ్, వార్డు పెద్దలు పజ్జూరి పరమేష్ ఐతేగోని స్వామి గౌడ్, కారింగ్ నరేష్ గౌడ్ పజ్జూరి అంజయ్య పజ్జూరి సాయిలు, పాలకూరి యాదగిరి పనస చంద్రయ్య మధు పాలకూరి చిరంజీవి బుడిగ శివ దండంపల్లి మారయ్య బొడిగసూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డీఈడీ కళాశాలలో ఈనెల 19న ఖాళీగా సీట్లు కు స్పాట్ అడ్మిషన్లు

**వికారాబాద్ డైట్ ప్రిన్సిపాల్ శ్రీ. కె. రామచారి**



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:రాష్ట్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు డీఈడీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు ఈ నెల 19, 20 తేదిలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ప్రభుత్వ డైట్ కళాశాలల్లో 235, ప్రైవేటు కళాశాలలో 579 సీట్లు మిగిలిపోయాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు ఈడబ్లూఎస్ తో కలిపి మొత్తం 1131 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు ప్రభుత్వ సీట్లకు 19 ప్రైవేటు సీట్లకు 20న ఆయా కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. వెబ్ సైట్ ను సందర్శించండి. మరియు సంప్రదించవలసిన నెంబర్ 7780740880 7097125608.

# ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం హర్షనీయం- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):నగరంలోని ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం హర్షణీయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్లోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ గౌడ్ కులవృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని తెలిపారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విషయమన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శనీయుడని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా బీసీ విద్యార్థులకు విద్యలో నైపుణ్యం కోసం ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ ఓ సంగీత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకుడు, మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి.

- వైద్య అధికారులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కీలక సూచనలు.



లోకల్ గైడ్/ తాండూర్: సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించాలని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ) లలితా దేవి, తాండూర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ సునీత లతో ఫోన్లో మాట్లాడిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షకాలంను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలల్లో, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాండూర్ లో డెంగ్యూ కేసుల తీవ్రత, డెంగ్యూ నివారణకు చర్యలను అడిగి తెలుకున్నారు. అంతేకాకుండా, అన్ని సబ్ సెంటర్ లలో సరిపడే మెడిసిన్ అందుబాటులో ఉండే విధంగా చూడాలి.ఏ మెడిసిన్ అందుబాటులో లేకున్నా తమ దృష్టి తీసుకురాలని సూచించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి

పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )బహుజన ధీరుడు గోల్కొండ ఖిలా ను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి షాద్నగర్ లో ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద గల షాద్ నగర్ గౌడ్ సంఘము, యువజన సంఘము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైనా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చె న్న య్య , అ గ్గ నూ ర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,కృష్ణా రెడ్డి, రఘు నాయక్,మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్, గౌడ్ సంఘము నేతలు కట్ట వెంకటేష్ గౌడ్,వన్నాడా ప్రకాష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్,శ్రీశైలం గౌడ్, వన్నాడా వెంకటేష్ గౌడ్,కుమారస్వామి గౌడ్,, శ్రీహరి గౌడ్, సందీప్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, అభిలాష్ గౌడ్ ,రమేష్ గౌడ్,మధుసూదన్ గౌడ్,రాజు గౌడ్,పోలేపల్లి సందీప్ గౌడ్,మధుసూదన్ గౌడ్,మాధువలు యాదవ్,జంగారి రవి,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా బహుజన కవి సమ్మేళనం



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిది): -శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి సందర్భంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన 'బహుజన కవి సమ్మేళనం' నిర్వహించారు.తొలుత సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులు కవితలను వినిపించారు. ఈ కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా కవులు కళాకారుల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జి కృష్ణ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర, వారు చేసిన పోరాటం, పాపన్న కట్టిన కట్టడాలు మొదలగు అంశాల మీద ప్రసంగించారు. ఈ కవి సమ్మేళనంలో కవులు లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరా చారి, అయిలా సోమ నరసింహచారి, మాన్యపు భుజేందర్, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్,అంకాల సోమయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ వేముల సదానందం,విజేందర్, రంగరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజేత జూనియర్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం క్యాంపియన్

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.....

విస్తృతంగా సభ్యత్వం తీసుకోవాలని విద్యార్థులకు పిలుపు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) . అధ్యయనం పోరాటం నినాదాలతో 1970లో ఏర్పడి నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం అయ్యే వరకు నిలుస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు.. అందరికి సమానమైన విద్యా అందించాలన్నారు విద్యార్థుల హక్కుల కోసం సామాజిక న్యాయం, మరియు ప్రగతిశీల భావజాలం కోసం నిరంతరం పోరాడుతున్నది అన్నారు. నిరంతరం విద్యార్థుల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం అనేది విద్యార్థులను ఈ ఉద్యమంలో భాగం చేసే ఒక ముఖ్యమైన అడుగు, విద్యార్థులను సామాజిక, రాజకీయ చైతన్యం చేస్తుంది అన్నారు. ఎస్ఎఫ్ఐ సభ్యత్వం తీసుకోవడం అంటే కేవలం ఒక సంస్థలో చేరడం మాత్రమే కాదు, ఒక ఉద్యమంలో భాగమై, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయడం. ఈ మెంబర్షిప్ ద్వారా విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడటమే కాకుండా, విద్యా వ్యాపారకరణ, కుల వివక్ష, ఆర్థిక అసమానతలు, మరియు మతతత్వం వంటి సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుంటారు. ఎస్ఎఫ్ఐ సభ్యులు జాతీయ మరియు స్థానిక స్థాయిలో జరిగే ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటారు, ఇది వారి నాయకత్వ లక్షణాలను మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ మరి ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు ప్రవీణ్ చరణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు

# పంటల సాగుకు సరిపడు యూరియా రైతులకు చేరేలా చర్యలు వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల వెల్లడి



కామారెడ్డి,లోకల్ గైడ్ : ఈ వానాకాలం సీజన్లో పంటల సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం జరుగుతుందని అన్నారు . రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.



సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కొంత సమాచారం అందిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియా రైతులకు సరిగా సరఫరా చేసేందుకు జిల్లా స్థాయి ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని, ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా యూరియా సరఫరా పై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అందరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు . రైతులకు యూరియా సరఫరా ముందస్తు సమాచారం అందించి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తున్నామని, నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పోలీస్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన పోరాట వీరుడు సర్వాయి పాపన్నగౌడ్

స్వాతంత్ర సమరయోధుడు పాపన్న గౌడ్ సేవలను కొనియాడిన రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్





(లోకల్ గైడ్ షాద్ నగర్ ) బహుజన పోరాటాల వీరుడిగా అందరి గుండెల్లో నిలిచిపోయిన సర్దార్ సర్వాయి పాపన్న జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని నందిగామ గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షులు (సదర్ శీను) స్పష్టం చేశారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడుతూ మాట్లాడారు. మొఘల్ సామ్రాజ దూరంగతాలను ఎండ గడుతూ, వారి పెత్తనాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి భావితరాలకు తెలిసే విధంగా ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు

# తెలంగాణ ప్రజలు గర్వపడే యోధుడు సర్దార్ పాపన్న గౌడ్

- స్వదేశీ పరిపాలన కోసం పోరాడిన వీరుడు త్యాగ ధైర్యం ఈ తరాలకు స్ఫూర్తిదాయకం
- సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ :సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వికారాబాద్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం మర్పల్లి ఆయా గ్రామాలలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలసి సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి నిజం నిరంకుత్వాన్ని ఎదిరించిన అలుపెరుగని పోరాటయోధుడు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అసమాన పోరు చేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు

# తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల జూనియర్ కళాశాల మరిపెడ బంగ్లా నందు పోలీస్ వారి అవగాహన సదస్సు"



మహబూబాబాద్ జిల్లా లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 18 :మహబూబాబాద్ జిల్లా: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ ఆదేశానుసారంగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల , జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది మహిళల, విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ను లేదా పోలీసులను సంప్రదించాలని షీ టీం ఎస్సై సునంద , మరిపెడ బంగ్లా పోలీస్ స్టేషన్ సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు సంయుక్తంగా పోలీస్ కళాబృందంతో కలిసి 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.తెలంగాణ గిరిజన సంక్షేమం గురుకుల బాలుర పాఠశాల అండ్ కళాశాల నందు అవగాహన కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ మాట్లాడుతూఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్, భరోసా, హ్యూమన్ ట్రాఫికింగ్ మూఢనమ్మకాలు మరియు బాల్య వివాహాలు మైనర్ డ్రైవింగ్ ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని,ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటాయని సూచించారు. మహిళలు, యువతు లను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనర్ బాలికలపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్స్ లేదా పోలీసు వారిని సంప్రదించాలని కోరారు. వేధింపులపై నేరుగా గానీ లేక షి టీం నెంబర్ 871 2656 935 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.చదువుకునే యుక్త వయసులో యువత ప్రలోభాలకు ,ఆకర్షణలకు గురై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు చేసే ముందు మీ తల్లిదండ్రులకు కష్టాలను గుర్తు తెచ్చుకోవాలని కోరారు. తల్లిదండ్రులను అర్థం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.పోలీస్ కళాబృందం వారి యొక్క పాటలు మరియు మ్యాజిక్ షో ల ద్వారా విద్యార్థులకు మూఢనమ్మకాలు అంటరానితనం బాలివివాహాలు గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ పిఎస్ సిబ్బంది, పోలీస్ కళాజాత బృందం సభ్యులు, షీ టీం సిబ్బంది భరోసా లీగల్ అడ్వైజర్ సాహిత్య ,మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం కానిస్టేబుల్ సుప్రజా, కళాశాల ప్రిన్సిపల్ మాలోత్ సోమాజి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు



# శివాలయం పునః నిర్మాణానికి భక్తులు దాతలు సహకరించండి: బండారి



కొత్తగూడెం (లోకల్ గైడ్ ప్రతినిధి):శ్రీ పాండురంగ భజన మందిరంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ పార్వతి దేవి అమ్మవార్ల ఉపాలయాల పునః నిర్మాణం కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ 35వ వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి. శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ పార్వతి దేవి అమ్మవారు దేవాలయ పునః నిర్మాణానికి భక్తులు తమ శక్తి కొలది, ధన, వస్తు రూపెనా విరాళాలు,సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఉదయం భూమి పూజ, వాస్తు హెూమం,శంకుస్థాపన మరియు పూర్ణాహుతి కార్యక్రమం యజుర్వేద పండితులు ఫణికుమార్ శర్మ వారి శిష్య బృందంచే నిర్వహించరు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి , ఈవో సులోచన మరియు వికాస తరంగిణి కోఆర్డినేటర్ గుంటూరు రమాదేవి, దాతలు,దేవాలయ అర్చకులు శ్రీ వేదుల శ్రీరామచంద్రమూర్తి శ్రీ శ్రీరంగం వెంకటరమచార్యులు, అర్చకులు, సిబ్బంది,దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి ప్రతీక్ మెమోరియల్ కాలేజీ సందర్శన"



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ గౌడ్ బాయ్స్ అండ్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, కాలేజీ భవనం ముందు గార్డెన్, వెనుక భాగంలో ఉన్న ఆట స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించి, చదువులో పట్టుదలతో ఉండి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రతీక్ ఫౌండేషన్ తరపున సి ఈ ఓ గోనా రెడ్డి, కళాశాలల తరపున ప్రిన్సిపాల్‌లు ఉపేందర్ , రాకెండ్ కుమార్ , కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతిపత్రాలను సమర్పించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు డీఎఫ్ఓ, ఆర్డిఓ, , మున్సిపల్ కమిషనర్, , తదితర అధికారులు కూడా ఉన్నారు.ప్రతీక్ ఫౌండేషన్ తరపున గోనా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్‌లతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ని శాలువాతో సత్కరించి " ఏట్ అయామ్ నాట్ డిఫీటెడ్ " అనే పుస్తకాన్ని బహూకరించారు.చివరగా ప్రిన్సిపాల్ రాకెండ్ కుమార్ వందన సమర్పణతో సభ ముగిసింది.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవం



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాన్ని సోమవారం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్



మాట్లాడుతూ "సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాషాపూర్ గ్రామంలో జన్మించారని అన్నారు . బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారు. గోల్కొండ కోటపై 12 వేల మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్-భువనగిరి ప్రాంతాలను జయించారన్నారు . భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి





కామారెడ్డి,లోకల్ గైడ్ : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 69 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని అన్నారు . వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని రిపోర్ట్ ను కలెక్టరేట్ లో అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, కలెక్టరేట్ ఏఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో పాపన్న విగ్రహం ఆవిష్కరించిన మంత్రి దామోదర



సంగారెడ్డి లోకల్ గైడ్ : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటుచేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటాలు, త్యాగాలు, వెనుకబడిన సమానత్వానికి మార్గదర్శకం అయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్రస్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, గౌడ సంఘ ప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలి

### టాస్క్ ఫోర్స్ బృందాలతో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి

### వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లతో వీ.సీలో మంత్రి తుమ్మల, సీ.ఎస్ వెల్లడి

### సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం





నిజామాబాద్, లోకల్ గైడ్ : రాష్ట్రంలో వ్యవసాయ అవసరాల కోసం కేటాయిస్తున్న యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు స్పష్టం చేశారు. సోమవారం వారు రాష్ట్ర సచివాలయం నుండి వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్, సంచాలకులు గోపి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆయా జిల్లాలలో అందుబాటులో ఉన్న యూరియా ఎరువుల నిల్వలు, పంపిణీ తీరుతెన్నులను సమీక్షిస్తూ, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో వ్యవసాయ, ఇతర శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించుకుని, ఎక్కడ కూడా యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని మంత్రి తుమ్మల సూచించారు. ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించి సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడం వల్ల పత్తి, వరి, మొక్కజొన్న తదితర అన్ని రకాల పంటలను రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏకకాలంలో సాగు చేస్తున్నారని అన్నారు. దీంతో గత సంవత్సరంతో పోలిస్తే, ఈ సీజన్ లో ఇదే సమయానికి ఇప్పటికే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలను ఎక్కువ మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే, అనేక కారణాల వల్ల కేంద్రం నుండి రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు రాష్ట్రానికి రావడం లేదని, కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇంకనూ రావాల్సి ఉందని మంత్రి వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందుబాటులో ఉన్న ఎరువులను, ప్రత్యేకించి యూరియా నిల్వలను సజావుగా పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు హితవు పలికారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని ఆయా మండలాల వారీగా సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియా నిల్వలను నిరంతరం పరిశీలన చేస్తూ, అవసరం ఉన్న ప్రాంతాలకు సర్దుబాటు చేయాలని సూచించారు. ఎక్కడ కూడా యూరియా స్టాక్ లేదు అనే అభద్రతా భావం రైతుల్లో నెలకొనకుండా, వారి అవసరాలకు సరిపడా యూరియాను అందించేలా అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఎరువుల స్టాక్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ, వారిలో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.



యూరియా అక్రమ రవాణా జరగకుండా, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకుండా కోళ్ల ఫారాలు, పేపర్ మిల్లులు, ఆయా పరిశ్రమలలో తనిఖీలు జరపాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాలకు ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను నెలకొల్పి, యూరియా ఎరువులు దారి మళ్ళకుండా చూడాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయంలో యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా, ఒకేసారి ఏకమొత్తంలో యూరియా కొనుగోలు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా ఎరువులు జిల్లా సరిహద్దులు దాటకూడదు : కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి కాగా, నిజామాబాదు జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఒక్క ఎరువు బస్తా కూడా అక్రమంగా జిల్లా సరిహద్దులు దాటి వెళ్ళకుండా గట్టి నిఘా కొనసాగించాలని అన్నారు. సొసైటీలలో ఎరువుల స్టాక్ ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రైవేట్ విక్రయ కేంద్రాలను కూడా మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం, నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరపడం, ఎరువులను పక్కదారి పట్టించడం వంటివి గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తో పాటు వచ్చే రబీ సీజన్ లో కూడా ఎరువుల కొరత నెలకొనకుండా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జిల్లా వ్యవసాయ అధికారి జె.గోవిందు, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులను గడగడలాడించిన ధీరుడు..

### సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం..

### మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి

### షాద్ నగర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### గౌడ సంఘాల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ

### వివిధ గౌడ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి వేడుకలు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలను పురస్కరించుకొని గౌడ, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమంటూభారత తొలి తెలుగు విప్లవ వీరుడు, మొదటి బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి అందరికీ పండుగ లాంటిదని ఎమ్మెల్సీ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు, బీసీ నేతలు ఆయన చేసిన పోరాటాన్ని నేడు స్మరించుకుంటున్నారనీ. సామాజిక సమానత్వం, బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శమని కొనియాడారు. తన పోరాటాలతో పాలకులను గడగడలాడించిన ఆ మహనీయుడికి ఘన నివాళులు.. జై సర్వాయి పాపన్న.. జై తెలంగాణ అంటూ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమలోనక్కల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ రాజు, బిఎస్ సుధీర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్,ఎంపిటిసి కాట్నా రవీందర్,ఎలికట్ట శ్రీనివాస్ రెడ్డి,పీర్లగూడెం రాజు గౌడ్ ,ఎడ్ల శ్రీకాంత్ గౌడ్,పీర్లగూడ అబిలాష్ గౌడ్,భానుచందర్ గౌడ్, విజయ్ గౌడ్,బాగం మధుసూదన్ గౌడ్, శంకర్ గౌడ్,గణేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్,ప్రణయ్ గౌడ్,కార్తీక్ గౌడ్, బాధేపల్లి గోపాల్ గౌడ్, నర్సప్ప గూడ మహేష్ గౌడ్,నర్సింహా గౌడ్,రమేష్ గౌడ్,నర్సిమా గౌడ్,రాజేందర్ గౌడ్,రఘు గౌడ్, లింగరం సాయి గౌడ్ మహేష్ గౌడ్, భాను ప్రసాద్ గౌడ్, వీరేష్ గౌడ్,ఉదయ్ కుమార్ గౌడ్ మరియు గౌడ, సంతోష్ గౌడ్, సంగం నాయకులు మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకే. సుమారు 70 శాతం మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని,జిల్లాలో ప్రణాళిక ప్రకారం యూరియాను రైతులకు అందించడం జరుగుతున్నదని అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో యూరియా, ఇతర ఎరువుల లభ్యత, నియంత్రణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులతో సమీక్షిస్తూ యూరియాను వ్యవసాయేతర పనులకు వాడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యవసాయానికి కాకుండా పరిశ్రమలు, ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా పోలీస్ ,రెవిన్యూ ,ఇతర అధికారులు,సిబ్బందితో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. యూరియా కొరతను అధిగమించేందుకు రైతులు ఒక పంట కాలంలో నానో యూరియాను వినియోగించాలని, నానో యూరియా వల్ల మంచి ఫలితాలను పొందవచ్చని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు.అంతకు ముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు ప్రారంభం కావడం, కేంద్రం నుండి యూరియా సకాలంలో రాకపోవడం, అంతర్జాతీయ సమస్యల కారణంగా యూరియాకు కొరత ఏర్పడిందని అన్నారు. జింకు, డీఏపీ వంటి యూరియా ధరలు ఎక్కువగా ఉండటం, యూరియా ధర తక్కువగా ఉండడం వల్ల రైతులు యూరియాను ఎక్కువగా వాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతుబంధు తదితర అన్ని సౌకర్యాలను ముందే కల్పించడం జరుగుతున్నదని, యూరియా వల్ల చెడ్డ పేరు రావడానికి వీల్లేదని తెలిపారు. రానున్న 15 రోజులు జిల్లా కలెక్టర్లు యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితిలో సమస్యలు రాకుండా చూసుకోవాలని, ఉన్న యూరియాను ఎక్కడ అవసరమో అక్కడ సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని, అంతేకాక రైతులు యూరియాను ఎక్కువ వాడకుండా ఎంత మోతాదులో వాడాలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఆగస్టు నెల మొత్తం జిల్లా కలెక్టర్లు పూర్తిగా మనసుపెట్టి పని చేయాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా ఇతర అవసరాలకు వాడకూడదని, ప్రత్యేకించి పరిశ్రమలలో యూరియా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లు ,ఎస్పీ లపై ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రఘునందన్ రావులు యూరియా పరిస్థితి పై జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# లగతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు

నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుంది

ఆగస్టు 26న విదేశాలలో ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కల్పన

టాస్క్ కోర్సులలో నిరుద్యోగ యువత రిజిస్టర్ చేసుకోవాలి

యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్లు, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ఆగస్టు 18: లోకల్ గైడ్:గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్ర లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు.ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ సాగంటి మంజులకు పద్మ చక్ర అవార్డు హాస్య నటులు మాజీ మంత్రి బాబు మోహన్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ లోని గోపాలపురానికి చెందిన లెక్చరర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పెయింటింగ్ ఆర్టిస్ట్ ఐన డాక్టర్ సాగంటి మంజులకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు హాస్య నటులు మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "పద్మ చక్ర-2025 అవార్డు" ని హైదరాబాద్ రవీంద్ర భారతి లో అందించారు... 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా సంగీత, సాహిత్య, సామాజిక, విద్య, చిత్ర కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మంజులకు ఈ అవార్డు ని ఇవ్వడం సంస్థ కు గర్వకారణం అని, తన వల్ల చాలా మంది చిన్నారులు చిత్ర కళలో రానిస్తున్నారని, తెలుగు సాహిత్యం లో తనదైన శైలి లో కవితలు రాసి చైతన్య పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉపాధ్యాయ విద్య కళాశాలలో ఎందరో ఉపాధ్యాయులను తయారు చేస్తున్న మంజులకు అవార్డు ఇవ్వడం సంతోషమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు అభినందించారు... మంజుల మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషిస్తూ, సమాజం పట్ల, కళల పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ప్రోత్సాహిస్తున్న సంస్థ బాద్యులకు, బాబు మోహన్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు....

## సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు నివేదికలు సమర్పించాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ :జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు మంగళవారం సాయంత్రం లోపు ఆయా శాఖల వారీగా నివేదికలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాల భవనాలపై సౌర విద్యుత్



ఫలకాల ఏర్పాటు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలలో వీటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు వీలుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల భవనాల పూర్తి వివరాలను నిర్దేశిత నమూనాలో పొందుపరుస్తూ, మంగళవారం సాయంత్రం లోపు సమర్పించాలని అన్నారు . సౌర ఫలకాల ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, విద్యుత్ కనెక్షన్ తదితర వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్ , ఏసీపీ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు , అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు .జిల్లాలో పలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారని, అందువలన ప్రజలు కుక్కలనుండి జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి ,మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి వహించాలని అన్నారు . వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రత్యేకించి అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో టాయిలెట్లు, పారిశుధ్యం పై ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. రామన్న 15 రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండి ఎవరు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసిన నేపథ్యంలో ఎరువుల కొరత లేకుండా చూడాలని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించి వివిధ ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయడమే కాకుండా, వాటి లబ్ధిని సకాలంలో లబ్దిదారులకు అందించే విధంగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కాగా ఈ సోమవారం మొత్తం 69 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 32, రెవెన్యూ శాఖకు 37 ఫిర్యాదులు వచ్చాయి .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామోత్సవ్ క్రీడలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ కె సీతారామారావు, ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.




## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి నిబంధనలకు లోబడి నడుచుకోవాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,




రామగుండం' ఆగస్టు.18 :లోకల్ గైడ్: ఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు తెలిపారు. ఈ ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ గారు తెలిపారు.

## " నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి ప్రతీక్ మెమోరియల్ కాలేజీ సందర్శన"




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ గౌడ్ బాయ్స్ అండ్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, కాలేజీ భవనం ముందు గార్డెన్, వెనుక భాగంలో ఉన్న ఆట స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించి, చదువులో పట్టుదలతో ఉండి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ప్రతీక్ ఫౌండేషన్ తరపున సి ఈ ఓ గోనా రెడ్డి, కళాశాలల తరపున ప్రిన్సిపాల్లు ఉపేందర్ , రాకెండ్ కుమార్ , కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతిపత్రాలను సమర్పించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు డీఎఫ్ఓ, ఆర్డిఓ, , మున్సిపల్ కమిషనర్, MPDO, DIEO, MRO , Principal Smt Sudha Rani , తదితర అధికారులు కూడా ఉన్నారు.ప్రతీక్ ఫౌండేషన్ తరపున గోనా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్లతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ని శాలువాతో సత్కరించి " ఏట్ అయామ్ నాట్ డిఫీటెడ్ " అనే పుస్తకాన్ని బహూకరించారు.చివరగా ప్రిన్సిపాల్ రాకెండ్ కుమార్ వందన సమర్పణతో సభ ముగిసింది.

## కొందుర్గు లో ఘనంగా శేరిల్ల మైసమ్మ తల్లి భోనాలు...

### భక్తిశ్రద్ధలతో బోనాల నిర్వహణ భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

పాల్గొన్న కొందుర్ మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )శేరిల్ల మైసమ్మ తల్లీ భోనాలను భక్తి, శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం చివరి శ్రావణ సోమవారం నాడు మైసమ్మ తల్లీకి బోనాలను నిర్వహించడం అనవాహితీగా వస్తున్నది. అందులో భాగంగా ఈరోజు సోమవారం నాడు సాయంత్రం బండ్ల బోనాలు నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయ పద్దతిలో తయారు చేసిన బోనాలను మహిళలు ఎత్తుకొని ర్యాలీగా వచ్చి అమ్మవారికి సమర్పించారు. బోనాల ముందు శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఉదయం నుండి వర్షాని లెక్క చెయ్యకుండా భక్తులు దేవాలయం కు వచ్చి నైవేద్యము సమర్పించి మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, బిజెపి సత్యనారాయణ, కావలి వెంకటయ్య, దశరథ, బోనం మల్లయ్య, పెర్మల్ల చంద్రశేఖర్, పాపిరెడ్డి, మొదుసు యాదగిరి, రామస్వామి తదితరులు పాలుగోన్నారు.



## దుర్గ నగర్ చౌరస్తా లోని వరద నీటి కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ) : అనుమానాస్పద స్థితిలో దుర్గ నగర్ చౌరస్తాలోని వరద నీటి కాలువలో ఓ గుర్తు తెలియని మృతదేహం లభించింది. ఈ ఘటన సోమవారం మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలుగు చూసింది. మైలార్దేవ్ పల్లి పోలీస్ కథనం ప్రకారం.. దుర్గా నగర్ చౌరస్తా వద్ద వరద నీటి కాలువలో గుర్తు తెలియని శవం ఉందని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందింది. ఈ సమాచారంతో సంఘటన చేరుకున్న పోలీసులు మృతదేహన్ని వెలికి తీసి మృతదేహాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టరం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ మృతదేహం ఎవరిదీ..? ఆత్మహత్య నా లేదా ప్రమాదవశాత్తు జరిగిందా అనేది పోలీసుల దర్యాప్తులో తెలనుంది.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి

### సీఐటీయూ డిమాండ్ ప్రతి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి





అశ్వారావుపేట : లోకల్ గైడ్ : గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల మూడవ మహాసభ మండలం లోని వినాయకపురం గ్రామంలో చందా రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారికి కారో బార్ బిల్ కలెక్టర్ అవకాశం ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి పంచాయతీ కార్మికుడికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 22 మందితో మండల నూతన కమిటీని ఎన్నుకొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడిగా యాదగిరి వెంకటప్పయ్య, మండల ప్రధాన కా ర్యదర్శిగా కోడిమి వినోద్, సహాయ కార్యదర్శిగా కొనకళ్ళ మహేష్, మరో సహాయ కార్యదర్శిగా కుంజా బాలరాజు, ఉపాధ్యక్షులుగా సోడేం కన్నారావు, చందా రామారావు, దేరంగుల వెంకయ్య, కోశాధికారిగా వేల్పుల ముత్తారావు, మండల కమిటీ సభ్యులుగా చిచ్చోడి విజయ్, బేతి రాజు, ఎం సీతారాములు, మడివి తిరుపతిరావు, గడ్డం సురేంద్ర, యాట్ల వెంకటేశ్వరరావు, మోడియం శ్రీను, కొర్రి మల్లయ్య, మడివి చినబాబు, కట్టం సింగరాజు, కొనసోతు రాంబాబు, భూక్య సురేష్, పల్నాటి రాజా లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ :ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన చికిత్స పొందుతున్న పేషెంట్లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, విష జ్వరాలు, తదితర సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా వైద్య సేవలు అందించాలని, ప్రధాన ఆస్పత్రిలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పేషెంట్లకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, విభాగాల వారీగా షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు, ఆస్పత్రిలో అత్యవసర సేవలతో పాటు కావలసిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, డిఐసిఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, సబ్ సెంటర్స్ వారిగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయిలో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీరాజ్, మున్సిపల్, అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు,అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, ఉన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### యువత ఆయన ఆదర్శంగా తీసుకోవాలి

### సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్




లోకల్ గైడ్ న్యూస్ ఆగస్ట్ 19 (కల్వకుర్తి) వెల్దండ మండల కేంద్రంలోనీ బస్టాండు ఆవరణంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కొట్రా, కుప్పగండ్ల, కంటోన్ పల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల వ్యాప్తంగా బహుజనుల విప్లవ వీరుడు యోధుడు, గోల్కొండ మహా చక్రవర్తి ,నిరంతరం బహుజనుల హక్కుల కోసం పోరాడిన అమరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మా ఘన నివాళులు అర్పించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ గౌడ సంఘం నాయకులు, యువకులు , సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి 5 వ వర్ధంతి వేడుకలు

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




లోకల్ గైడ్ న్యూస్ ఆగస్ట్ 19 (కల్వకుర్తి) కల్వకుర్తి పట్టణ కేంద్రంలోనీ వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ సర్దార్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ శాసనసభ్యులు ఎడ్మ కిష్టారెడ్డి 5 వర్ధంతి కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ పాల్గొని కిష్టారెడ్డి చిత్ర పటానికి పూలమాలతోనివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ దివంగత మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి సేవలను మరువ లేమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం గుప్తా సత్యం సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మున్సిపాలి మాజీ వైస్ చైర్మన్ షాహిద్ బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మధు మనోహర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ భోజిరెడ్డి మాజీ కౌన్సిలర్ చైతన్య కిషోర్ రెడ్డి సైదులు గౌడ్ షాహిద్ కమ్యూనిస్టు నాయకులు మల్లయ్య పరశురాములు మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రైతులకు వానకాల పంటలకు తగినంత యూరియా అందుబాటులో ఉంచాలి

### రాష్ట్రవ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్ :వానాకాల పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ సుధీర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు




దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ లు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది,ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా ,శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు.ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా లో ఆగష్టు నెలకు సంబంధించి 11,200 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని, ఇప్పటివరకు 4250 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించడం జరిగిందని, వరి నాట్లు వేసే దశలో ఉన్నది, ఈ నెల చివరి నాటికి రైతులకు మొదటి దఫా యూరియ అందుబాటులో ఉందని, జిల్లా లో టాస్క్ పోర్సు బృందాలను ఏర్పాటు చేస్తామని , నానో యూరియ వాడకం పై రైతులకు అవగాహనా కలిపిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వ్యవసాయ అధికారి రాజా రత్నం,జనరల్ మేనేజర్ మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి సారంగా పాణి , సంబంధిత అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

### ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 19 (కల్వకుర్తి) వెల్దండ గ్రామ పంచాయతీకి చెందిన జంగిలి వసంత కి ముఖ్యమంత్రి సహాయ ద్వారా మంజూరైనా 25,500/-రూపాయల చెక్కు ను సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి జంగిలి ఆనంద్ బాధితురాలు వసంత కి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్,మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజు, బీఆర్ఎస్ నాయకులు మాడుగుల శంకర్, ప్రవీణ్, సత్యం,పోలే అశోక్, రవి,ఈడుదులపల్లి శ్రీనివాస్, వెంకట్,రామచంద్రయ్య,సంజీవ,రాజు,దాసు,జగన్, రామస్వామి, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి



నిజామాబాద్,లోకల్ గైడ్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



## సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### జిల్లా కలెక్టర్ టి .వినయ్ కృష్ణారెడ్డి ఘనంగా జయంతి వేడుకలు



నిజామాబాద్,లోకల్ గైడ్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిజామాబాదు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ టి . వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న మహరాజ్ అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ, రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. నాటి మొఘల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన సీఎం రేవంత్ రెడ్డి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఈ రోజు హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 38 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, శ్రీనివాస్ గౌడ్, సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా పలువురు అధికారులు, గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధించిన ఘనతను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లోకల్ గైడ్ తెలంగాణ కథనానికి స్పందన

### శివాలయ పునర్నిర్మానానికి శంకుస్థాపన










భద్రాది కొత్తగూడెం(లోకల్ గాడ్ జిల్లా ప్రతినిధి): వందేళ్ల వందేళ్ల చరిత్ర గల శ్రీ పాండురంగ భజన మందిరం ఆలయానికి సోమవారం వేదమంత్రాల మధ్య అర్చకులు శంకుస్థాపన చేశారు. ఏప్రిల్ 16వ తేదీన లోకల్ గైడ్ తెలంగాణ దిన పత్రికలో "శిధిలవస్థలో శివాలయం " అనే కథనాన్ని ప్రచురించగా అంతకు ముందే దానిపై ఆలయ అధికారులు దేవదాయ శాఖకు చాలాసార్లు వినతి పత్రాలు సమర్పించిన దేవాలయ పునర్మానికి అనుమతులు జాప్యం జరిగింది. వార్త కథనంతో స్పందన వచ్చి జులై 30వ తేదీన ఆలయాన్ని తీసివేశారు. తిరిగి నేడు ఆగస్టు 18న వేద మంత్రాల మధ్య అర్చకులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పలువురి ప్రశంసలను లోకల్ గైడ్ తెలంగాణ దినపత్రిక పొందింది.

# వైభవంగా శివాలయం శంకుస్థాపన

ఆలయ అర్చకుల వేద మంత్రాల మధ్య శివయ్య అమ్మవారి ఉపాలయాలకు శంకుస్థాపన నిర్మాణానికి దాతల విరాళాలు భక్తులు విరాళాలు అందించాలని అర్చకుల విన్నపం









భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): కొత్తగూడెం పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిర్ లో సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ పార్వతి దేవి అమ్మవార్ల ఉపాలయాల పునర్నిర్మానానికి వైభవంగా శంకుస్థాపన చేశారు. సుమారు 100 ఏళ్ల చరిత్ర గల శివాలయ పునర్నిర్మాణానికి వేదమంత్రాలతో అర్చకులు పూజా కార్యక్రమం నిర్వహించి, శివయ్య పార్వతి అమ్మవారికి, నవధాన్యాలు, నవరత్నాలు, రాగి, పాదరసం, సుగంధ ద్రవ్యాలు, పసుపు,కుంకుమ, పువ్వులతో భక్తులు వైభవంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమిపూజ, వాస్తుహెూమం, శంకుస్థాపన మరియు పూర్ణాహుతి కార్యక్రమములు యజుర్వేద పండితులు ఫణి కుమార్ శర్మ, వారి శిష్య బృందంచే నిర్వహించరు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కె.సులోచన మరియు దేవాలయం అర్చకులు వేదుల శ్రీరామచంద్రమూర్తి, శ్రీరంగం వెంకటరమణాచార్యులు, మిగతా అర్చకులు, సిబ్బంది, దాతలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ ఆలయాల పునఃనిర్మాణానికి దాతల విరాళలు1.గుంటూరు రమాదేవి వికాస తరంగణి తరపున రూ.100116/- లు మరియు 100 సిమెంట్ బస్తాలు2. బాలశెట్టి సుందర్రాజు-సత్యభామ దంపతులు రూ. 100116/- లు3. కనుకుంట్ల శ్రీనివాస్-పార్వతి దంపతులు రూ. 100116/- లు4. కుసున వాసు-సంధ్య దంపతులు రూ. 100116/- లు5. మునిగంటి గణేష్-సరస్వతి దంపతులు రూ. 51000/- సత్యవతి రూ.11000/- లువిరాళములు అందజేశారు. విరాళములు అందజేయాలనుకున్న భక్తులు తమ శక్తికొలది ధన, ద్రవ్య, వస్తు, శక్తి రూపేనా సంపూర్ణ సహాయ సహకారములు అందించి, శ్రీ స్వామి, అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు వేదుల శ్రీరామచంద్రమూర్తి, మిగతా అర్చకులు, సిబ్బంది కోరుతున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఘన నివాళులు



- మహనీయుల అడుగుజాడల్లో నడవాలి
- ఆనాడే బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు
- భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా పోరాటయోధుడు

మార్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పేట/ బంట్వారం/మర్పల్లి లోకల్ గైడ్:సర్దార్ పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో పుట్టి చరిత్ర సృష్టించిన ఆనాడు బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించి గొప్ప పోరాట యోధుడు సర్దార్ పాపన్నగౌడ్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..... ప్రతి గ్రామములో పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని మహనీయుల అడుగుజాడ నడవాలని అన్నారునిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన అలుపెరగని పోరాట యోధుడుభూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అసమాన పోరు చేసిన ధీరుడు మొఘలాయిల పెత్తనంపై సమర శంఖారావాన్నిపూరించి గోల్కొండ కోటాపై జెండాను ఎగరేసిన తొలి తెలుగు చక్రవర్తి వందల ఏండ్ల క్రితమే అణగారిన ప్రజల ఆత్మ గౌరవాన్నివెలుగెత్తి చాటుతూ, సామాజిక న్యాయాన్నిఅమలు చేసిన సమరసేనాని, తొలి బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే ఘన నివాళులు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : గౌడ జాతి ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని, నేటి తరానికి మనందరికీ ఆదర్శనీయుడని అశ్వారావుపేట గౌడ సంఘం గీత కార్మిక సంఘం నాయకులు అన్నారు. అశ్వారావుపేట గౌడ సంఘం గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు అశ్వారావుపేట మండలం గౌడ బజార్ లోని ముత్యాలమ్మ గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూడలిలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి అశ్వారావుపేట గౌడ్ సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి సాంబశివరావు గౌడ్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్లు పంచటం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి గౌడ్ సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి సాంబశివరావు గౌడ్, గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద,బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని, నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు పాపన్నను స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనం రామకృష్ణ, తాళం సూరిబాబు, నాయుడు శ్రీను, మోరల దుర్గారావు, ఆరేపల్లి ముసలయ్య, ఎమ్ వెంకన్న, ఏ గోవిందరాజు, వీ భగవన్నారాయణ, బీ నాగరాజు, ఏ జగదీష్, వీ శ్రీనివాస్, వీ సుబ్రహ్మణ్యం. బీ ఆంజనేయులు, పీ దుర్గారావు, శివ, వెంకట సత్యనారాయణ (గణపతి) తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా సమస్య లేకుండా చూడాలి



నాగర్ కర్నూల్ జిల్లా,లోకల్ గైడ్ :రోజువారీ యూరియా నిల్వలపై అధికారుల పటిష్ట పర్యవేక్షణ ఉండాలిఅధిక ధరలకు విక్రయించే డీలర్లపై చర్యలు తీసుకోవాలి,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోనీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ.... జిల్లాలో రైతాంగానికి ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువలనునమోదు చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హెూల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలపి అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల రైతుల యూరియా కొనుగోలులకు ప్రాధాన్యత అనుగుణంగా, కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, %ణూూ, మీూా%, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా అధికారులు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. ప్రస్తుతం రైతుల వ్యవసాయ పంటలకు అనుగుణంగా యూరియా సరఫరాను కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. యూరియా సరఫరా పంటవేసిన ప్రతి రైతుకు చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, డీలర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు




Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499

# బీసీ సేన ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ లో జరిగిన సర్దార్ పాపన్న గౌడ్, జయంతి వేడుకలు బీసీ సేన షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ గౌడ్, బిసి సేన టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులీ అర్పించారు. జననం ఆగస్టు 18 - 1650 సంవత్సరము కిలా షాపూర్ గ్రామంలో రఘునాధ పల్లె మండలం జనగామ జిల్లా పూర్వపు వరంగల్ జన్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ బీసీ సేన యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్ ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి నందిగామ మండల ఉపాధ్యక్షులు నరసింహులు చౌదరిగుడా మండల బిసి సేన అధ్యక్షులు బోయ చెన్నయ్య 15 అవార్డు అధ్యక్షులు సింధూర తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మికులకు మెరుగైన ఉపాధి కోసం నాణ్యమైన చేప పిల్లల పెంపకం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : జిల్లాలో మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి, వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు గాను నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం సాయంత్రం మత్స్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మత్స్య అభివృద్ధి పథకం కింద 2024 - 2025 సంవత్సరానికి గాను వంద శాతం సబ్సిడీపై 799 చెరువులు, రిజర్వాయర్లలో కోటీ 92 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది 2025 - 2026 సంవత్సరానికి గాను 967 చెరువులలో 4.5 కోట్ల చేప పిల్లలను వదలాలని నిర్దేశించిన లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల పెంపకానికి చొరవ చూపాలన్నారు. కట్ల, రహు, బంగారు తీగ రకాల చేప పిల్లలను పెంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 398 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 24,071 కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా తోడ్పాటును అందించాలని సూచించారు. మత్స్య కార్మిక సంఘాల సభ్యులు అందరూ ఎన్.ఎఫ్.డీ.పీ పథకం కింద ఆన్లైన్ లో సభ్యత్వ నమోదు చేసుకునేలా చూడాలన్నారు . డిచ్పల్లి, అర్సపల్లి ప్రాంతాలలో నూతనంగా మంజూరైన చేపల మార్కెట్ సముదాయాల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి, పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు



( ఆగస్టు18 లోకల్ గైడ్ తుంగతుర్తి (ప్రతినిధి): తిరుమలగిరి: తిరుమలగిరి మండల కేంద్రంలో 14వ శతాబ్దపు ఐరోప చరిత్ర కాలంలో పాలకులు, పీడకులను ఎదిరించి పీడుతులను కాపాడటానికి కారణజన్ముడిగా వ్యవహరించిన జానపద సాహిత్యంలో సుప్రసిద్ధ ప్రధాన పాత్రగా ఉన్న రాబిన్ హుడ్ పోరాట ధీరత్వానికి ఒక నమూనగా.. చరిత్ర నిర్మాణంలో తనదైన చెరగని పాత్రను నిర్వర్తించిన ఒక మహా యోధుడు తెలంగాణ గడ్డపై జన్మించాడు. అతడే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ దాదాపు 350 ఏళ్ల క్రితమే కుల మత జాతి వర్గ బేధాలు లేని సమాజం కోసం కృషిచేసిన బహుజన పోరాటయోధుడు గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనుల అనగదొక్కుతున్న 17వ శతా బ్దంలో స్వీయ సైన్యంతో దక్కన్ పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు మహాత్మ పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు తిరుమలగిరి మండల గౌడ సంఘం నాయకులు వేడుకలుగిలకత్తుల రాము గౌడ్, కొంపెల్లి రామ్మూర్తి గౌడ్, జలగం రామచంద్రన్ గౌడ్, నాతి వీరమల్లు గౌడ్, మోదేపు వీరన్న గౌడ్, తెలంగాణ ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గిరి గౌడ్, లోడే సాయి గౌడ్, గిలకత్తుల కొమురెల్లి గౌడ్, గిలకత్తుల సంపత్ గౌడ్, జలగం వేణు గౌడ్, తిరుమలగిరి మండల అన్ని గ్రామాల గౌడ కులం సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ఆనందోత్సవాల నడుమ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు.



## వినాయకచవితి పండుగ సందర్భంగా తగు జాగ్రత్తలు పాటించాలి




కేశంపేటలోకల్ గైడ్ :ఆగస్టు 27 తేదీన గణపతి నవరాత్రి ఉత్సవాలు మొదలుకనున్నాయి. విగ్రహాలు నెలకొల్పేందుకు మండపాలు సిద్ధమవుతున్నాయి. మండపాల ఏర్పాట్లలో తగు జాగ్రత్తలు పాటించాలని కరంట్ తీగలు తగిలే ప్రమాదం ఉందని పోలీసులు సూచిస్తున్నారు. అలాగే అత్యవసర సమయాలలో అంబులెన్స్ పోలీస్ వాహనాలు వెళ్లేందుకు వీధిలలో దారులు ఉంచాలని తెలిపారు. వినాయక మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపారు

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి సభా స్థలాన్ని పరిశీలించిన

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు , సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద గారు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ గారు సి పి గారు సంబంధిత అధికారులతో కలిసి అధికారుల రివ్యూ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది.





లోకల్ గైడ్ : ఆ తర్వాత సీఎం గారి సభా స్థలాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించడం జరిగింది. సభా స్థలాన్ని పరిశీలించి సభ ఏర్పాట్లు గురించి అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ నెల చంద్రుగొండ మండలం బెండలపాడు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి అశ్వరావుపేట నియోజకవర్గానికి విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి సభా స్థలాన్ని పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ నెల 21 నాడు మధ్యాహం జరగనున్న ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సభాస్థలాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహచార ఎమ్మెల్యేలతో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్ గారుప్రెస్ మీటింగ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం 320 ఇందిరమ్మ ఇళ్లతో పైలట్ ప్రాజెక్టు కింద గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఈనెల 21 వ తారీకు మధ్యాహం నాడు ప్రారంభించబోతున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎన్నో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్న మన ఇందిరమ్మ ప్రభుత్వాన్ని మద్దతుగా ఇక్కడ జరగబోయే భారీ బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు హాజరై విజయవంతం చేయగలరని మనవి. దానికి అందరు అధికారులు సమన్వయం చేసుకుంటూ సభకు వచ్చిన ప్రజలకి ఎక్కడ ఎవరికీ ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలి అధికారులకు దిశనిర్దేశం చేశారు. గౌరవ సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘవయ్య దయానంద్ గారు మాట్లాడుతూ= బెండలపాడు లో జరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి గారి సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు అందరూ కలిసి విజయవంతం చేయడానికి కృషి చెయాలి అని ఆదేశించారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న మన ఇందిరమ్మ ప్రభుత్వం మద్దతుగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అశేషంగా హాజరై మీ అందరి దీవెనలు ప్రజా ప్రభుత్వానికి అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఇల్లు అనేది ఎంతో అమూల్యమైనది, ప్రతి పేదవాడు కల నెరవేరుతుంది ఒక ఇందిరమ్మ నీళ్లతోనే అని అన్నారు. అలాంటి ఇందిరమ్మ ఇల్లు మంత్రిగా మన ఖమ్మం జిల్లా జిల్లా నుంచి మన మంత్రి శ్రీనివాసరెడ్డి గారు ఉండటం నిజంగా మన జిల్లాకి ఒక శుభ పరిణామం. ఈ యొక్క బహిరంగ సభకు పక్కనే ఉన్న మన సత్తుపల్లి నియోజకవర్గంలో నుంచి కూడా భారీగా ప్రజల హాజరవుతారని హాజరు అవ్వాలని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ గారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్ గారు, తెల్ల వెంకటరావుగారు, పాయం వెంకటేశ్వర్లు గారు, పోదాం వీరయ్య గారు, రాందాస్ నాయక్ గారు, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు తదితరులు పాల్గొన్నారు.



# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది...

భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం...

లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం..

బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం..

పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం..

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

చంద్రుగొండ లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, దోజర్లు వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, డయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ... మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం మరియు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన..

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

టేకులపల్లి మండలంలోకల్ గైడ్ : లో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లను కోరం సురేందర్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. పర్యటనలో భాగంగా మండలంలో 8 కోట్ల 95 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. పాత తండా- రాంపురం గ్రామాల మధ్య ఎత్తైన వంతెన నిర్మాణానికి 2 కోట్ల 50 లక్షల రూపాయలతో మంత్రి శంకుస్థాపన చేశారు. తావూర్య తండా - కోక్యతండ గ్రామాల మధ్య గల బీటీ రోడ్డు 1 కోటి 45 లక్షల నిధులతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెట్రం చెలక స్టేజి - పెట్రంచెలక గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగించడానికి రెండు కోట్ల నిధులతో ఎత్తైన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కిష్టారం గ్రామపంచాయతీ గ్రామస్తులు గ్రామంలో ఎవరైనా మరణించిన వ్యక్తి కర్మకాండలు నిర్వహించడానికి ఎంతో అష్ట కష్టాలు పడుతున్న విషయం..ఎమ్మెల్యే కోరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో 3 కోట్ల అభివృద్ధి నిధులతో శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు నాణ్యతతో వంతెనను నిర్మించాలని సూచించారు. నాణ్యతలేని బ్రిడ్జిలు ఎట్టి పరిస్థితుల్లో నిర్మించవద్దు. అటువంటి వాటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానం లేదని వారు తెలిపారు. టేకులపల్లి మండలం ప్రజలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఏ పనికైనా నేను ముందు ఉంటానని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆర్ డి ఓ మధు , తాసిల్దార్ వీరభద్రం, ఎంపీడీవో మల్లీశ్వరి, డీఎస్పీ చంద్రభాను, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సీఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడు ఎస్సై పి. శ్రీకాంత్, ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వరరావు, ఇల్లందు ఎస్సై నాగుల మీరా, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇది గణేష్, మూడ్ సంజయ్, బండ్ల రజిని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, దల్ సింగ్ నాయక్, ఇస్లావత్ రెడ్యా నాయక్, కంభంపాటి శ్రీనివాస్, దళపతి శ్రీనివాస్, లక్కినేని శ్యాంబాబు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

